# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 2-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 296 పేజీలు:6 వెల: రూ.1/-


## నేడు ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ భేటీ.. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలపై సమీక్ష

హైదరాబాద్, ఆగష్టు 1: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆగస్టు 8 నుంచి 22 వరకు నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాల కార్యాచరణ, విధి విధానాలు సంబంధిత అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు (మంగళవారం) ప్రగతిభవన్‌లో సమావేశం నిర్వహించ నున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీని కోసం తెరాస పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు అధ్యక్షతన ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీతో సీఎం సమావేశమవుతారు. మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.

ఆరు రోజుల దిల్లీ పర్యటనను ముగించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్ననే (ఆదివారం) హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించిన సీఎం.. ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్‌తో భేటీ అయి రాజకీయాంశాలపై చర్చించారు. రైతు సంఘాల నేతలు, ఆర్థిక నిపుణులతో పాటు ప్రముఖ జర్నలిస్టులతోనూ ఆయన భేటీ అయ్యారు.

## CWG లో భారత్‌కు మరో స్వర్ణం.. 73 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టర్ అచింతకు గోల్డ్ మెడల్



న్యూఢిల్లీ, ఆగష్టు 1: కామన్వెల్త్ గేమ్స్‌లో భారత వెయిట్ లిఫ్టర్ల జోరు కొనసాగుతున్నది. వెయిట్ లిఫ్టర్లు మరో స్వర్ణాన్ని భారత్ ఖాతాలో వేశారు. పురుషుల 73 కేజీల విభాగంలో 20 ఏండ్ల అచింత షూలి (ఇఞప్రతినిబిజీ రాష్ట్రవబీశ్రీతి) బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. దీంతో భారత్ పతకాల సంఖ్య ఆరుకు చేరింది. స్నాచ్ తొలి ప్రయత్నంలోనే 137 కేజీల బరువు లిఫ్ట్ చేసిన బెంగాల్ లిఫ్టర్ అచింత.. తర్వాతి ప్రయత్నంలో 140 కేజీలు, మూడో ప్రయత్నంలో 143 ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు.

క్లీన్ అండ్ జెర్క్‌లోనూ తొలి ప్రయత్నంలో 166 కేజీలు ఎత్తిన అచింత.. రెండో లిఫ్ట్‌లో 170 కేజీలు ఎత్తడంలో విఫలమయ్యాడు. అయితే మూడో ప్రయత్నంలో 170 కేజీలు ఎత్తి స్వర్ణ పతకం సాధించాడు. మొత్తంగా 313 కేజీలతో (143 కేజీ+170 కేజీ) క్రీడల రికార్డు నెలకొల్పాడు. మలేషియాకు చెందిన హిదాయత్ ముహమ్మద్ సిల్వర్ (303 కేజీలు), కెనడాకు చెందిన షాద్ దర్సిగ్నే బ్రోన్జ్ మెడల్ (298 కేజీలు) సాధించారు.

దీంతో కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ ఇప్పటివరకు సాధించిన ఆరు పతకాలు వెయిట్ లిఫ్టింగ్ విభాగంలోనే కావడం విశేషం. ఇందులో మూడు స్వర్ణాలు, రెడు రజతాలు, ఒక కాంస్య పతకం ఉన్నాయి. శనివారం పోటీల్లో మూడు పతకాలు సాధించిన లిఫ్టర్లు.. ఆదివారం పురుషుల 67 కేజీల విభాగంలో జెరెమి లాల్‌రినుంగా పసిడి పతకం కైవసం చేసుకోగా.. మహిళల 55 కేజీల విభాగంలో బింద్యారాణి రజతం చేజిక్కించుకుంది. కాగా, గోల్డ్ మెడల్ సాధించిన హవిల్దార్ అచింత షూలికి ఇండియన్ ఆర్మీ శుభాభినందనలు తెలిపింది.

## నేతన్న బీమా పథకం ఈ నెల 7 నుంచి ప్రారంభం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 1: నేతన్నల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. అందులో భాగంగానే చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రైతు బీమా తరహాలోనే నేతన్న బీమా పథకాన్ని ఈ నెల 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం రోజున నుంచి అమలు చేయబోతున్నామని ప్రకటించారు. బీమా కాలములో లబ్ధిదారులైన చేనేత, మరమగ్గాల కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా నామినీకి ఐదు లక్షల రూపాయలను అందచేస్తామన్నారు.

లబ్ధిదారులు చనిపోయిన పది రోజుల్లో ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. చేనేత, పవర్ లూమ్ కార్మికుల ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ పథకం అమలుకు చేనేత, జౌళి శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుందన్నారు. నేతన్న బీమా కోసం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఒ.ఎ.ఐ)తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. వార్షిక ప్రీమియం కోసం చేనేత-పవర్ లూమ్ కార్మికులు ఒక్క రూపాయి కూడా కట్టవలసిన అవసరం లేదని కేటీఆర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తాన్ని ఎల్.ఐ.సి.కి చెల్లిస్తుందని తెలిపారు. ఇందుకోసం యాభై కోట్లు కేటాయించామన్న కేటీఆర్, 25 కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. 60 సంవత్సరాల లోపు ఉన్న చేనేత, మరమగ్గాల కార్మికులందరూ ఈ నేతన్న బీమా పథకానికి అర్హులే అన్నారు. సుమారు 80 వేల చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇక ఈ పథకమును అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. అర్హులైన చేనేత / పవర్ లూమ్ కార్మికులు, అనుబంధ కార్మికులు అందరికి నేతన్న బీమా పథకాన్ని అమలు చేస్తామని కేటీఆర్ అన్నారు.

చేనేత, జౌళి రంగానికి చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా ఏ ప్రభుత్వము కేటాయించని విధంగా 2016-2017 నుండి ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్ (బీసీ వెల్ఫేర్ నుండి) రూ. 1200.00 కోట్ల చొప్పున కేటాయిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. చేనేత ఌ జౌళి శాఖ రెగ్యులర్ బడ్జెట్ కు ఇది అదనం అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి చేనేత జౌళి శాఖ సాధారణ బడ్జెట్ క్రింద రూ.55.12 కోట్లను కేటాయించామన్నారు. బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ క్రింద స్పెషల్ బడ్జెట్ రూపంలో మరో 400.00 కోట్లు కూడా కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గనిర్దేశంలో చేనేత కార్మికుల సంక్షేమం , ఉపాధి కోసం అనేక కార్యక్రమాలను అములచేస్తున్నామమని కేటీఆర్ అన్నారు.. దేశంలో ఏ రాష్ట్రములో లేనివిధంగా చేనేత అభివృద్ధి, సంక్షేమము కొరకు తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను పలు రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయని కేటీఆర్ చెప్పారు. ఒడిశా, కర్ణాటక , మధ్యప్రదేశ్ నుండి అధికారుల బృందాలు మన రాష్ట్రములో పర్యటించి, మన చేనేత పథకాలను అధ్యయనం చేసి ప్రశంసించాయని తెలిపారు.

## వెయిట్ లిఫ్టర్ అచింత్ శివులికి అభినందనలు తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 1: బర్మింగ్ హమ్ లో జరుగుతున్నటువంటి కామన్ వెల్త్ గేమ్స్ 2022 లో స్వర్ణ పతకాన్ని గెలుచుకొన్నందుకు వెయిట్ లిఫ్టర్ శ్రీ అచింత్ శివులి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందనల ను తెలియజేశారు. భారతదేశం క్రీడాకారిణుల మరియు క్రీడాకారుల దళం కామన్ వెల్త్ గేమ్స్ కు బయలుదేరివెళ్లే సందర్భంలో ఇటీవల శ్రీ అచింత్ శివులి తో శ్రీ నరేంద్ర మోదీ తాను జరిపిన సంభాషణ తాలూకు వివరాల ను కూడా శేర్ చేశారు.

“ప్రతిభావంతుడైన శ్రీ అచింత్ శివులి కామన్ వెల్త్ గేమ్స్ లో పసిడి పతకాన్ని గెలిచారు. ఈ సంగతి తెలిసి సంతోషిస్తున్నాను. ఆయన తన యొక్క శాంతియుత స్వభావానికి మరియు దృఢత్వానికి గాను పేరు తెచ్చుకొన్నారు. ఈ విశిష్ట కార్యసాధనకై ఆయన చాలా కఠోరంగా శ్రమించారు. ఆయన తన భావి ప్రయాసల లో రాణించాలి అని నేను కోరుకొంటూ ఆయన కు ఇవే శుభాకాంక్షల ను తెలియజేస్తున్నాను.”

“మన క్రీడాకారిణుల మరియు క్రీడాకారుల దళం కామన్ వెల్త్ గేమ్స్ కు బయలుదేరి వెళ్లే కంటే ముందు గా అచింత్ శివులి గారి తో నేను మాట్లాడాను. ఆయన తన తల్లి గారి నుంచి మరియు సోదరుడి నుంచి అందుకొన్న సమర్థన ను గురించి మేం చర్చించాం. ఆయన ఇప్పుడు ఒక పతకాన్ని చేజిక్కించుకొన్నారు కాబట్టి ఇక ఒక సినిమా ను చూసేందుకు ఆయన కు అవకాశం లభిస్తుందని నేను ఆశ పడుతున్నాను.” అని పేర్కొన్నారు.

## విధ్వంసక ఆయుధాలకు నిధుల సమీకరణ నిషేధం.. పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 1: సామూహిక విధ్వంసక ఆయుధాలకు నిధులను నిషేధిస్తూ పార్లమెంట్?లో బిల్లు పెట్టింది కేంద్ర ప్రభుత్వం. ఇట్లాంటి కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తుల ఆస్తులతోపాటు వారి ఆర్థిక వనరులను స్తంభింపజేయడానికి చట్టం రూపొందించారు. అంతేకాకుండా వారి ఆస్తులు స్వాధీనం చేసుకోవడానికి లేదా అటాచ్ చేయడానికి కేంద్రానికి అధికారం కల్పించేలా దీన్ని తయారు చేశారు. ఈ బిల్లును పార్లమెంటు సోమవారం ఆమోదించింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పైలట్ చేసిన సామూహిక విధ్వంసం, వాటి పంపిణీ వ్యవస్థల (చట్టవిరుద్ధమైన కార్యకలాపాల నిషేధం) సవరణ బిల్లు 2022ని ప్రతిపక్ష పార్టీల నిరసల మధ్య ఆమోదం లభించింది.

## రైల్వే రేక్ పాయింట్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు



మెదక్, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి):మెదక్ రైల్వే స్టేషన్‌లో రైల్వే రేక్ పాయింట్‌ను వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, సహచర మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..దశాబ్దాల కల ఈరోజు నిజమైందన్నారు. సీఎం కేసీఆర్ వల్లే ఇది సాధ్యం అయిందని స్పష్టం చేశారు.

పదేళ్ల అధికారంలో ఉన్నా కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చు చేస్తే ఈ రైలు వచ్చిందన్నారు. త్వరగా రైలు రావాలని మన వాటా కట్టి ఏర్పాటు చేశాం. ఏటా 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సనత్ నగర్ గోడౌన్ కి పంపుతున్నాం. ఇప్పుడు ఇక్కడే స్టాక్ చేసి దేశంలో వివిధ రాష్ట్రాలకు పంపుతామని ఆయన పేర్కొన్నారు.

మెదక్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. సింగూర్ జలాలు మెదక్ కు దక్కాలనే నినాదం ఉండే.. అది నిజం చేశామన్నారు. కొందరు ఉప ఎన్నిక అంటున్నారు. ఎందుకు ఏమైనా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తారా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

గ్యాస్ సబ్సిడీ కోత , ఉపాధి హామిలో కోత, ప్రభుత్వ సంస్థల కోత, ఉద్యోగాల్లో కోత ఇదీ మోదీ ప్రభుత్వం పని తీరన్నారు. ఇదీ అతడి నిజ స్వరూపమన్నారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వండి అంటే ఇవ్వరంట. వరంగల్ కు రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ ఇవ్వరంట. కానీ ఉప ఎన్నిక మాత్రం తెస్తరట.

మీరు తెస్తామంటున్న ఉపఎన్నిక వల్ల తెలంగాణకు ఏ లాభం? ప్రజలకు ఏం లాభం అని ప్రశ్నించారు. మాటలు చెప్పేది ఎవరో.. చేతల్లో అభివృద్ధి చూపెడుతున్నది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుక్ హుస్సేన్, సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, కలెక్టర్ హరీశ్ పాల్గొన్నారు.

## కాలనీలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం : మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్, ఆగష్టు 1: కాలనీలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన సివరేజ్ పైప్‌లైన్ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ పట్టణంలో రూ.7 కోట్లతో చేపట్టిన సివరేజ్ పైప్‌లైన్ పనులను మంత్రి పరిశీలించారు.

భారీ వర్షాలతో నీట మునిగిన కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. కాలనీలు ముంపునకు గురికాకుండా చేపట్టిన సివరేజ్ పైప్‌లైన్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, పనులు పూర్తి అయితే ముంపు సమస్య ఉండదని తెలిపారు.

ప్రభుత్వం రోడ్లు, మురికి కాలువల అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు.

నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో ఉన్న లింకు రోడ్ల విస్తరణకు కోట్ల రూపాయిలు కేటాయిందని చెప్పారు. అంతకు ముందు దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు మంత్రి మల్లారెడ్డి నోటు బుక్‌లను అందజేశారు.

కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ స్వామి, కీసర మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కొత్త నవోదయ విద్యాలయాలేవి..? కేంద్రాన్ని నిలదీసిన టీఆర్ఎస్ ఎంపీలు

హైదరాబాద్, ఆగష్టు 1: తెలంగాణలో కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేస్తారంటూ టీఆర్ఎస్ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించారు. జిల్లాకు ఒక నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని నవోదయ చట్టంలో ఉన్నా.. కానీ వాటిని అమలు చేయడంలేదంటూ నిలదీశారు.

తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయని, అయితే కేవలం తొమ్మిది నవోదయ విద్యాలయాలు మాత్రమే ఏర్పాటు చేశారని ఎంపీలు కేంద్రానికి గుర్తు చేశారు.

సోమవారం లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్, మాలోతు కవిత, వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, గడ్డం రంజిత్ రెడ్డి కొత్త నవోదయాల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలపై కేంద్రాన్ని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణలో 2014 మే చివరి నాటికి ఉన్న జిల్లాల్లో మాత్రమే జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేశామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణదేవి లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

కొత్త నవోదయల ఏర్పాటు అనేది నిరంతర ప్రక్రియ అని, నిధుల లభ్యత ఆధారంగా కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో 35 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయని, వాటిలో 1467 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారని వీటిల్లో 36,731 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. తెలంగాణలోని 35 కేంద్రీయ విద్యాలయాల్లో 26 శాశ్వత భవనాల్లో ఉన్నాయని తెలిపారు. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు.

## తెలంగాణ రైతులు చింతిస్తున్నారు: ఎంపీ నామా

న్యూఢిల్లీ, ఆగష్టు 1: టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఇవాళ లోక్‌సభలో మాట్లాడారు. ధరల పెరుగుదల అంశంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వంద శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. ధరల పెరుగుదల వల్ల కామన్ పీపుల్ ఎఫెక్ట్ అయ్యారన్నారు. గోధుమ, బియ్యం. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి తగ్గిందని, కానీ కానీ తెలంగాణలో వంద శాతం పెరిగిందన్నారు. ఎరువులపై మరింత భారం పెంచినట్లు కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. వంటగ్యాస్ ధర వెయ్యి దాటిందని, పేదలు ఎలా బ్రతుకుతారని ఆయన అడిగారు.

ధరల పెరుగుదల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. ధరలు పెరగలేదని ప్రభుత్వం సభలో చెప్పడం సరిగాలేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా గోధుమ ఉత్పత్తి ఒక శాతం తగ్గిందని, దేశంలో ఉత్పత్తి మాత్రం బాగుందన్నారు. రైస్ కూడా ప్రపంచవ్యాప్తంగా 0.5 శాతం ఉత్పత్తి తగ్గిందన్నారు. కానీ దేశంలో బియ్యం ఉత్పత్తి వంద శాతం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రం నుంచే ఆ పెంపు జరిగిందని ఎంపి నామా నాగేశ్వరరావు తెలిపారు.

వంద శాతం రైస్ ఉత్పత్తి పెరిగినా, దాన్ని కేంద్ర ప్రభుత్వం కొనడంలేదన్నారు. రైతుల నుంచి బియ్యం కొనకపోవడం వల్లే, తెలంగాణ రైతులు చింతిస్తున్నారని నామా ఆరోపించారు. రైతులు దుఃఖిస్తున్నారని అన్నారు. దేశంలో అన్నం పెట్టే శక్తి రైతులకు మాత్రమే ఉందన్నారు.

## ఎన్టీఆర్ కూతురు ఉమామహేశ్వరి ఆత్మహత్య..!

హైదరాబాద్, ఆగష్టు 1: దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటులు నందమూరి తారకరామారావు నాలుగో కూతురు కంఠమనేని ఉమా మహేశ్వరి ఇవాళ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. అయితే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది.

మానసిక సమస్యలు, ఒత్తిడి కారణంగా ఉమా మహేశ్వరి తన నివాసంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని వార్తలు వస్తున్నాయి.

ఉమా మహేశ్వరి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

ఉమా మహేశ్వరి ఆకస్మిక మరణంతో నందమూరి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఉమా మహేశ్వరి మరణవార్త తెలుసుకున్న నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసానికి చేరుకుంటున్నారు.

## ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా బాధ్యతల స్వీకరణ..

న్యూఢిల్లీ, ఆగష్టు 1: ఢిల్లీ పోలీసు కమిషనర్‌గా సంజయ్ అరోరా ఇవాళ బాధ్యతలను స్వీకరించారు. అరోరాది తమిళనాడు క్యాడర్. 1998వ బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్. జూలై 31, 2025లో ఆయన రిటైర్ కానున్నారు. అరోరాకు ముందు గతంలో ఆస్థానా(గుజరాత్ క్యాడర్), అజయ్ రాజ్ శర్మ(యూపీ క్యాడర్)లు బాధ్యతలు నిర్వర్తించారు.

జైపూర్‌లోని మాల్వియా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ అండర్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిగ్రీ చేశారు. 57 ఏళ్ల సంజయ్ అరోరా తమిళనాడు పోలీసుకు చెందిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ లో చేశారు. వీరప్పన్‌ను అంతం చేసిన టీమ్‌లో ఈయన ఉన్నారు. సీఎం గ్యాలెంటరీ అవార్డు కూడా అందున్నారు.సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ దళాలోనూ అరోరా కొన్నేళ్లు చేశారు. ఇంటర్ క్యాడర్ డిప్యూటేషన్‌కు అంగీకరించినట్లు కేంద్ర హోంశాఖ తన సర్క్యూలర్‌లో తెలిపింది.

## హైదరాబాద్‌లో మరోసారి భారీ వర్షం.. కుండపోతగా కుమ్మరించిన వాన!



హైదరాబాద్, ఆగష్టు 1: హైదరాబాద్‌లో సోమవారం తెల్లవారుజామున, మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కారణంగా నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొద్ది నిమిషాల్లోనే ఓల్డ్? సిటీలోని చాలా వీధులు చెరువులుగా మారాయి. నీటి ఎద్దడితో పాటు, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది.

భారీ వర్షాలు కురవడంతో నీటి మట్టం పెరగడంతో మూసీ నది పరివాహక ప్రాంతాలకు మరోసారి ముప్పు పొంచి ఉందని అధికారులు భావిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ గేట్లను తెరవడంతో నదిలో నీటి ఉధృతి కొనసాగుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నది పక్కనే ఉన్న ఇళ్లలోకి నీరు చేరింది. కాగా, మూసీ నది నీటి ఉధృతికి ముందుజాగ్రత్త చర్యగా పురానాపూల్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలను మూసివేశారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ పలుచి ప్రమ్ములలో - వి
నల విందాన రించి నట్టి మధురగానమ్ముగా
విలువలు గల విజ్ఞానిగ
నల దేవి శ్రీ ప్రసాదు నభినందింతున్ !!
- ఛత్రీ

(ఆగష్టు 2 దేవిశ్రీ ప్రసాద్ జననం...)



సెల్: 9494481210

# జీవితకాల సహజ టీకా ఔషధమే తల్లి రొమ్ముపాలు

## (01-07 ఆగష్టు 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు' సందర్భంగా)

అమృతతుల్యమైన అమ్మపాలలో శిశు సమగ్రాభివృద్ధికి దోహదపడే మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఐరన్, కాల్షియం, ఖనిజాలు, యాంటీబాడీలు, విటమిన్లు, కొవ్వులతో పాటు అనేక ఇతర పోషకాలు సమపాళ్ళలో ఉంటాయి. న్యుమోనియా, కలరా, కామెర్లు లాంటి పలు వ్యాధుల నుంచి శిశువును రక్షించగలిగే అమ్మ రొమ్ము పాలు జీవితాంతం వ్యాధినిరోధకశక్తిని అందించే అత్యుత్తమ సహజ టీకా ఔషధంగా పని చేస్తుంది. తల్లిపాలు అందించడంతో శిశువు ఎదుగుదలే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. బిడ్డ ప్రసవం జరగ్గానే లభించే ముర్రు పాలలో అద్వితీయ పోషక విలువలు ఉంటాయి. ముర్రు పాలతో ప్రత్యేక పోషకాలు లభించడమే కాకుండా వ్యాధికారక వైరస్‌లు, బ్యాక్టీరియాల పట్ల నిరోధకశక్తి పెరుగుతుంది. ముర్రుపాలు మంచివి కావనే దురభిప్రాయాలను దూరం చేస్తూ, రొమ్ము పాలు తప్పక తాగించి, శిశువు జీవితకాల ఆరోగ్యానికి పుణాదులు వేయాలి. ముర్రు పాలతో శిశువు పేగుల శుద్ధి జరగడం, ఎలర్జీలను నిరోధించడం, జీవితాంతం పలు ప్రమాదకర రోగాలు రాకుండా నివారించడం, శిశు శారీరక మానసిక వికాసానికి దోహదపడడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి.

శిశు జననం నుంచి కనీసం ఆరు మాసాల వరకు అమ్మ రొమ్ముపాలు తప్పనిసరిగా అందించాలి. శిశువు ఆరు మాసాలు దాటిన తరువాత 1-2 ఏండ్ల పాటు అమ్మ రొమ్ముపాలు అందించడం ద్వారా పిల్లల సమగ్ర ఎదుగుదల సమకూరుతుంది. తల్లి రొమ్ముపాల ప్రాధాన్యతను మాతృమూర్తులకు వివరించడానికి ప్రతి ఏటా ఆగష్టు 01-07 వరకు 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాల'ను ఘనంగా నిర్వహించుట జరుగుతున్నది. 1992లో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలను 170కి పైగా ఐరాస సభ్యదేశాలు పాటిస్తున్నాయి. యూనిసెఫ్, డబ్ల్యూహెచ్ఓ, స్థానిక ప్రభుత్వాలు సంయుక్తంగా తల్లిపాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తాయి. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2022 నినాదంగా 'స్టెప్‌అప్ ఫర్ బ్రెస్ట్‌ఫీడింగ్ : ఎడ్యుకేట్ అండ్ సపోర్ట్' అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 7.6 మిలియన్ల శిశువులకు తల్లి పాలు అందడం లేదని, అధిక ఆదాయ వర్గాల్లో 21 శాతం, మధ్య తరగతి పిల్లల్లో 4 శాతం రొమ్ముపాల రుచిని చూడడమే లేదు. ఇండియా, చైనా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో తల్లిపాలు లభించని కారణంగా పలు వ్యాధులతో ప్రతి ఏట లక్షల శిశు మరణాలు నమోదు అవుతున్నాయి. భారతదేశంలో 79 శాతం ప్రసవాలు ఆరోగ్య కేంద్రాలలో జరిగినప్పటికీ, తొలి గంటలో 42.6 శాతం తల్లులు మాత్రమే రొమ్ముపాలు అందిస్తున్నారు. తొలి ఆరు మాసాలు తల్లి పాలు మాత్రమే అందించి, అనంతరం అదనపు పోషకాహారంతో పాటు రొమ్ముపాలు అందించాలి. సంపన్న కుటుంబాల తల్లుల కంటే పేద కుటుంబాల తల్లులే అధికంగా చనుబాలను అందిస్తున్నారు.

శిశు జననంతో తల్లి రెమ్ము పాలు ఉత్పత్తి కావడం, నవజాత శిశువు రొమ్ము పట్టి పాలు త్రాగడం, తల్లిబిడ్డల మధ్య అద్వితీయ ప్రేమానుబంధాలు ఉద్భవించడం ఓ అద్భుత సృష్టి రహస్యమనే చెప్పాలి. తల్లి రొమ్ముపాలు అందించాలనే లక్ష్యంతో ఉద్యోగిణులకు, ఉద్యోగులకు ప్రత్యేక సెలవుల సౌకర్యం కల్పించబడింది. రొమ్ముపాలు పట్టించడం వల్ల తల్లులకు రొమ్ము కాన్సర్, ఓవేరియన్ కాన్సర్, మధుమేహం, స్థూలకాయం, రక్తస్రావం, గుండె జబ్బులు, వెంటనే గర్భం దాల్చే అవకాశం లాంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. తల్లి పాలు ఇవ్వడం వల్ల శారీరక సౌందర్యం తగ్గుతుందనే దురభిప్రాయంతో సంపన్న కుటుంబాల్లోని తల్లులు రొమ్ముపాలు ఇవ్వడానికి చొరవ చూపక పోవడం అమానవీయం, ఆక్షేపణీయం. తల్లిపాల పట్ల విస్తృత అవగాహన కల్పించినప్పటికి 50 శాతం తల్లులు తొలి ఆరు మాసాలు, 25 శాతం తొలి ఏడాది వరకు రొమ్ముపాలు అందిస్తున్నారని తేలింది.

పేద కుటుంబాల్లో తల్లుల అనారోగ్యం, పాలు పడకపోవడం, పని ఒత్తిడిలో నిర్లక్ష్యం చేయడం, అవగాహన లేకపోవడం లాంటి కారణాలతో పిల్లలు బలహీనంగా ఉంటూ, రోగాల పాలు కావడం, కొన్ని సందర్భాలలో మరణించడం కూడా సంభవవస్తున్నాయి. కరోనా విపత్తులో పేదరికం పెరగడం, ఆర్థికంగా చితికి పోవడం, ఉపాధులు లేకపోవడంతో తల్లిపాలు అందించడంలో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. గర్భిణి, తల్లి, శిశువు ఆరోగ్య రక్షణకు అవసరమైన ఆసుపత్రులను నెలకొల్పవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుంది. తల్లి, బిడ్డలతో పాటు సకల జనుల ఆరోగ్య సౌభాగ్యాలకు పుణాదిగా నిలుస్తున్న తల్లిపాలను రక్షించి, చిన్నారులకు అందించి, ఆరోగ్య సమాజాన్ని నిర్మించే ప్రయత్నాలు చేద్దాం, లేత శిశువు ఎదుగుదలకు కంకణ బద్దులం అవుదాం. గర్భం దాల్చడం, రొమ్ముపాలు అందించడం అనే ముఖ్య అంశాలే రేపటి సమాజ నిర్మాణానికి దోహదపడతాయని గుర్తుంచుకోవాలి. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మాతశిశు ఆరోగ్యం, పోషకాహారం, పేదరిక నిర్మూలన, ఆహార భద్రత లాంటి అంశాలకు ప్రాధాన్యతలను ఇవ్వాలి. నేటి శిశువులే రేపటి ఆరోగ్య పౌర వెలుగులని, రొమ్ముపాలు అమృతాహారమని సమాజాన్ని జాగృత పరుద్దాం.



- డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## తెలంగాణ ప్రజా సేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



ములుగు , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ములుగు మండలం ప్రేమ్ నగర్ కు చెందిన కాకి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఈ రోజు పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేన జాతీయ అధ్యక్షులు ×బొమ్మ కంటి రమేష్ వర్మ ×తెలంగాణ ప్రజా సేన ములుగు జిల్లా అధ్యక్షులు కలువల భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ల్యాదల్ల సుమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ రామ్ చందరు, జిల్లా ప్రచార కార్యదర్శి ల్యాదల్ల అశోక్, కోశాధికారి కుర్రి దినాకర్, సలహా దారు ల్యా దల్ల చిన్న అశోక్, ములుగు మండల అధ్యక్షులు నిగ్గుల సాంబయ్య, సభ్యులు రఘు వెంకటేష్, సతీష్, శివ, ప్రేమ్ నగర్ వాసులు కాకి సతీష్, సామర్ల గణేష్ తది తరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రోజా

తిరుపతి, ఆగష్టు 1: తిరుపతిలో పుట్టిన నాకు శ్రీనివాసుడి ఆశీస్సులతో మంత్రిగా అవకాశం దక్కిందని, రాష్ట్రం అంతా నా వంతు పర్యటించి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నా మంత్రి ఆర్.కే.రోజా అన్నారు. జగనన్న ఆశీస్సులుతో రెండు సార్లు గెలిచి ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలు తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగన్న కోరుకున్న విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు తీయించాలని స్వామి వారిని కోరాను. వరదలు అయ్యిన తరువాత చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళి వరద రాజకీయాలు చేస్తున్నారని అందరికి తెలుసు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సంక్షేమం అందించడు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడు.. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు ప్రజల డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెట్టి ఎంజాయ్ చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వాగ్దానం చేశాడో, ఆ మాట ప్రకారం క్యాలెండర్ ఇచ్చి ఆ తేదీల ప్రకారం పూర్తి చేశారన్నారు. ఎన్ని అవరోధాలు, కష్టాలు ఎదురైనా పేద వారి సంక్షేమమే ప్రధమ ధ్యేయంగా జగన్న పని చేస్తున్నారు. గోదావరి వరదల్లో ప్రజలందరికీ రెండు వేల రూపాయలు అందించాం అని గుర్తు చేశారు. పోలవరం కట్టకుండానే బస్సు వేసి రాష్ట్ర నలుమూలల నుండి టీడీపీ నాయకులను తీసుకెళ్ళి జయము జయము చంద్రన్న అంటూ భజన చేయించారు.. పోలవరం దగ్గరకు వెళ్ళి జగన్మోహన్ రెడ్డి కి కట్టడం చేత కాదు దిగి పోమ్మనండీ నేను కడుతాను అంటున్నారు. చంద్రబాబు ఇంత వరకూ సీఎం కాలేదని అనుకుంటున్నాడేమో.. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్నప్పుడు పోలవరంను కట్టకుండా గాడిదలు కాస్తున్నావా చంద్రబాబు అంటూ మండిపడ్డారు.

రాష్ట్రం విభజన తరువాత కూడా సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు పోలవరంను పూర్తి చేయలేక చేతగానీ తనంను ప్రదర్శించారన్నారు. డబ్బుల పిచ్చితో కేంద్రంను ఓ ప్యాకేజీపై తన స్వలాభం కోసం పోలవరంను ఓ ఏటిఏం కార్డులాగా వాడుకున్నారు.. చంద్రబాబు చేసిన పాపానికి రాష్ట్ర ప్రజలు నష్ట పోతున్నారు.. ఆర్ అండ్ ఫ్యాకేజీ రావాల్సిన మండలాలు అన్ని ఇబ్బంది పడుతుంది అంటే కేవలం చంద్రబాబే కారణమే అన్నారు. జగన్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 20 వేల కోట్లు ఉన్న ఆర్ అండ్ ప్యాకేజీ కోసం విన్నపాలు తెలియజేస్తున్నారు. తాను ముఖ్యమంత్రి అయితే ముప్పు మండలాలు అన్ని ఓ జిల్లాగా చేస్తాను అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం. కుప్పంను మున్సిపాలిటీ చేసుకోలేక పోయావు, రెవెన్యూ డివిజన్ చేసుకోలేక పోయావు.. మళ్ళీ చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు అని మంత్రి రోజా మండిపడ్డారు.



## పోలీస్ కమిషనర్‌ని కలిసిన విశ్రాంత పోలీస్ అధికారుల సంఘము

### - విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యనిర్వాహక కమిటీ బృందం ఈరోజు పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు



ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): సోమవారం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యనిర్వాహక కమిటీ సమావేశమై ప్రధాన కార్యదర్శిగా రుద్ర వెంకటనారాయణ, (రిటైర్డ్ ఎస్ఐ) ఆర్గనైజింగ్ సెక్రటరీగాఎస్కే పాషా, (రిటైర్డ్ ఎస్సై) సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణ, అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ని పోలీస్ కమిషనర్ కార్యాలయం కలిసి విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ని కలసి వినతి పత్రం అందజేశారు.

పోలీస్ సిబ్బందితో పాటు విశ్రాంత పోలీసు అధికారులు, సిబ్బందికి కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే మెడికల్ హెల్త్ క్యాంపులలో వైద్య పరిక్షలు నిర్వహించాలని, ఇతర కుటుంబ, వ్యక్తిగత అంశాలను పోలీస్ కమిషనర్ దృష్టి తీసుకొనిరావడంతో పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, వెంకటనారాయణ, మరియు సంఘ నాయకులు దస్తగిరి, రంగారావు,బుగులయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిఇంటికి మంత్రి పువ్వాడ పెళ్లి కానుక..

### - వేడుకగా మంత్రి పువ్వాడ తనయుడి వివాహం



ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత పువ్వాడ అజయ్ కుమార్ తనయుడు డా.నయన్ రాజ్ వివాహం సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి పువ్వాడ వారి పెళ్లి కానుకగా ప్రత్యేకంగా తయారు చేయించిన గోడ గడియారాలను 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఖమ్మం లోని ప్రతి డివిజన్లో కార్పొరేట్లు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి

తిరుపతి, ఆగష్టు 1:వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అర్హుల ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి అన్నారు.. సోమవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దాసరి మఠం. గాంధీ పురం.. నందు ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ లబ్ధిని వివరించారు.. యువకులు గాంధీ పురం వద్ద బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకురావడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.. దోమలు విపరీతంగా ఉన్నాయని కాలువలు పరిశుభ్రంగా ఎత్తటం లేదని ఎమ్మెల్యే కి విన్నవించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చాలా గొప్పగా జరుగుతున్నదన్నారు.

ఈ వీధికి వెళ్ళిన ఏ గడపకి వెళ్లిన జగనన్న జగనన్న అంటూ జగన్ నామ స్మరణతో మారుమోగుతున్నరు.. తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో మేమే గెలిచే వాళ్ళమంటూ బీరాలు పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఓసారి గడపగడపకు కార్యక్రమాన్ని వస్తే వైఎస్ఆర్ సీపీకి ప్రజలు ఏ స్థాయిలో బ్రహ్మరథం పడుతున్నారో అర్థం అవుతుందన్నారు..

గతంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశామని మళ్లీ వేస్తే మహా పాపం చేసిన వాళ్ళు అవుతామని వారు స్పష్టం చేస్తున్నారు? జగనన్న ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో మా వాలంటీర్ వ్యవస్థ ఎంత అద్భుతంగా పనిచేస్తుందో చెప్పేందుకు ఉదయం ఆరు గంటల నుంచి నూతన పెన్షన్ అర్హులైన వారికి ఇంటింటికి అందజేస్తున్న రు.

. ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ డాక్టర్ శిరీష. కార్పొరేటర్ తాళ్లూరు రత్నకుమారి.

కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు. టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు మబ్బు నాదముని రెడ్డి. నాగిరెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును బాధితుడికి అప్పగించిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్

### - సకాలంలో స్పందించి బ్యాగ్ అప్పగించిన కానిస్టేబుల్ కు క్యాష్ రివార్డ్ అందజేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన చెరుకూరి ఈశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా ఈరోజు వైద్యం పరిక్షలకు వెళ్లి ఆనంతరం ఖమ్మం నుంచి అల్లిపురం గ్రామానికి వెళ్తుండగా అతనికి సంబంధించిన హ్యాండ్ బ్యాగ్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయిందని కొద్దిసేపటికి గ్రహించిన బాధితుడు వెంటనే డయల్ 100 కు సమాచారం అందజేశారు.

డయల్ 100 కాల్ సమాచారం అందుకున్న అర్బన్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ పోలీస్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బాధితుడుతో మాట్లాడి వివరాలు తీసుకొని అతను ప్రయాణించిన మార్గంలో వెతికి

బ్యాగ్ ను గుర్తించారు. అందులో విలువైన భూమి పత్రాలు, ఆరు గ్రాముల బంగారం పుస్తె, రెండు వేల నగదు వున్నట్లు గుర్తించి బాధితుడికి అప్పగించారు.

ఒక వ్యక్తి పోగొట్టుకున్న బ్యాగును సకాలంలో స్పందించి బ్యాగ్ అప్పగించిన కానిస్టేబుల్ కు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ క్యాష్ రివార్డ్ అందజేసి అభినందించారు. పోగొట్టుకున్న బ్యాగును తిరిగి ఇచ్చిన కానిస్టేబుల్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

## కమర్షియల్ సిలిండర్ ధర రూ.44.50లు తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగష్టు 1: వాణిజ్య గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు కొంచెం ఉపశమనం కలిగింది. దేశీయ చమురు కంపెనీలు 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను రూ.36 తగ్గించాయి. దీంతో ఢిల్లీలో రూ.2012.50గా ఉన్న సిలిండర్ ధర రూ.1976కు చేరింది. తగ్గిన ధరలు నేటినుంచే అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. హైదరాబాద్‌లో రూ.44.50లు తగ్గింది. దీంతో రూ.2242గా 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర రూ.2197.50కి తగ్గింది. కోల్‌కతాలో రూ.2095.50, ముంబైలో రూ.1936.50, చెన్నైలో రూ.2141గా సిలిండర్ ధర ఉన్నది. కాగా, గత నెల 6న వాణిజ్య సిలిండర్‌పై చమురు కంపెనీలు రూ.8.50 తగ్గించాయి. అయితే గృహావసరాలకు వినియోగించే 14.2 కేజీల సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు.

## కర్నూలుకు హైకోర్టును తీసుకొస్తాం.. బుగ్గన

అమరావతి, ఆగష్టు 1: కర్నూలుకు తప్పకుండా హైకోర్టును తీసుకొస్తామని ఏపీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ లా యూనివర్సిటీ భవనం నిర్మిస్తామన్నారు. రూ.400కోట్లతో ప్రభుత్వాస్పత్రిని డెవలప్ మెంట్ చేస్తామన్నారు. రూ.30కోట్లతో డోన్ రైల్వే లైన్ నిర్మాణం చేపడతామన్నారు.

హైదరాబాద్ -బెంగళూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

65వేల టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్లై ఓవర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గని వరద..

అమరావతి, ఆగష్టు 1:రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులన్నీ జలకలను సంతరించుకున్నాయి. శ్రీశైలం జలాశయానికి ఇంకా వరద నీరు కొనసాగుతుంది.

ఈ జలాశయానికి ఇన్‌ఫ్లో 61,517 క్యూసెక్కుల నీరు వస్తుండగా 31,784 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.10 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. పూర్తిస్థాయి నీటి మట్టం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 193.85 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.



# ముఖ్య మంత్రి కెసిఆర్ గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి మల్లం పెల్లి మండలం చేయాలి



ములుగు , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): అధికార పార్టీ నాయకులకు ఎన్నికలప్పుడే మల్లం పెల్లి గుర్తుకు వస్తుందాద మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారుఈ రోజు మల్లం పెల్లి లో మం డల సాధన సమితి ఆధ్వర్యంలో 5 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు

ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజా ఆకాంక్ష అభివృద్ధి మేరకు మండలం ఏర్పాటు చేయాల్సిందే అనిమల్లంపల్లి మండలం చేస్తామని కెసిఆర్ 2018 నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు వచ్చిన కేసీఆర్ ములుగు జిల్లా తోపాటుగా మల్లంపల్లి మండలం ప్రకటించారు కానీ మల్లం పల్లి మండలం చెయ్యలేదు అందుకే ఇప్పటికైనా మల్లం పల్లి మండలం చేయాలని డిమాండ్ చేశారు మల్లం పెల్లి మండలం అయ్యే వరకు పోరాటం చేస్తామని సీతక్క గారు అన్నారు

ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, ల్యాద శ్యామ్ రావు,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ రవి బాబు,తో పాటు మండల సాధన సమితి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో కలిసి భోంచేసిన ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి



మహబూబాబాద్, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో తాడూర్ మండలంలోని ఆకు నేల్లికుదురు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థులతో ఆప్యాయంగా కాసేపు ముచ్చటించారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.. మంత్రి కొప్పుల

కరీంనగర్ , ఆగష్టు 1:గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ధర్మారం మండలం నంది మేడారం బాలుర గురుకుల విద్యాలయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్‌ను పరిశీలించి పారిశుధ్యం, వసతులు సరిగా లేక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాల సీజన్‌లో ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాధులు ప్రబలడంతో పాటు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మండిపడ్డారు. అనంతరం మాట్లాడుతూ? ప్రభుత్వం పేద విద్యార్థులను ప్రయోజకులుగా మార్చేందుకు గురుకులాలను ఏర్పాటు చేస్తూ లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని, లక్ష్యాన్ని నీరుగార్చేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన బోధన చేయాలని ఆదేశించారు. మంత్రి వెంట మేడారం పాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డితోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలి

-భారీ వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తక్షణం అంచనా వేయించాలి
-తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.15 వేల చొప్పున పరిహారం చెల్లించాలి
-కొత్తగా పంటలు వేసుకోవడానికి విత్తనాలు, ఎరువులు, ఇన్ ఫుడ్ సబ్సిడీ ఇవ్వాలి
-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 5 న కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం
-కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ముంపు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలి
-కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు



ములుగు , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో లో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు మాట్లాడుతూములుగు నియోజక వర్గం లో భారీ వర్షాలు, గోదావరి నది వరద ప్రవాహంతో ఏర్పడ్డ పరిస్థితుల తో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. వందలాది ఇళ్లు వరద ముంపులో మునిగిపోయాయి అని నీట మునిగి పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సాయం క్రింద ఇస్తానని చెప్పిన 10 వేల తో పాటు డబుల్ బెడ్ రూం లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వరదలు, అకాల వర్షాలకు పంట నష్టం జరగడం పరిహారం అందక రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పరిపాటిగా మారింది. రాష్ట్రంలోప్రకృతి విపత్తులు, భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు కుదేలవుతుంటే వారిని ఆదుకునే పథకం ఏదీ కూడా ప్రభుత్వం వద్ద లేకపోవడం అత్యంత దారుణమైన విషయంఇది రైతుల పట్ల మీ కపట ప్రేమకు నిదర్శనం. 2015 నుంచి పంట నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం మానేసింది. పంట నష్టం సైతం అంచనా వేయడం లేదుభారీ వర్షాలకు పంటలు నీట మునిగి రైతులు నష్టపోతుంటే కేసీఆర్ సర్కారుకు ఏమాత్రం సోయి లేదని మండిపడ్డారు. నష్టాన్ని అంచనా వేయడానికి తక్షణం బృందాలను పంపాలన్నారు. ఎకారకు రూ.15 వేల పరిహారం ఇవ్వాలని సీతక్క డిమాండ్ చేశారు అదే విధంగా ఆగస్టు 5 న టిపిసిసి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కావున కాంగ్రెస్ పార్టీ

జిల్లా,మండల,అధ్యక్షులు అనుబంధ సంఘాల జిల్లా మండల అధ్యక్షులు ప్రజా ప్రతినిధి లు బాధిత కుటుంబాలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, ఇరుస వడ్ల వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్

ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వేంకటా పూర్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్

ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాకిటి రామ కృష్ణ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైస ప్రభాకర్,

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి కుమార్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,సర్పంచులు రత్నం భద్రయ్య, పసుల సాంబయ్య,ఈక కృష్ణమాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, హట్కర్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మిగిలేది బీజేపీ ఒక్కటే.. ఇతర పార్టీలన్నీ ధ్వంసమే: జేపీ నడ్డా

పాట్నా, ఆగష్టు 1: భిన్నత్వంలో ఏకత్వం.. ఇదే భారతదేశం ఆత్మ. సుదీర్ఘ పరాయి పాలనను తుదముట్టించి 75 ఏండ్ల కింద బహుళపార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థగా అవతరించిన భారత్.. ఆధునిక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, బహుళ పార్టీ ప్రజాస్వామ్యానికి అత్యుత్తమ ఉదాహరణగా కొనసాగుతున్నది. అందువల్లే జాతీయ, ప్రాంతీయ పార్టీలతోపాటు.. చిన్న చిన్న పార్టీలు సైతం మనగలుగుతున్నాయి. ఇంతటి విశిష్ట భారతాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదనే విమర్శలున్నాయి. తాజాగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలు ఈ విమర్శలు నిజమేనని రుజువు చేస్తున్నాయి. దేశంలో బీజేపీ తప్ప ఏ పార్టీ మిగలదని నడ్డా పెడుతున్న శాపనార్థాలు భారత ప్రజాస్వామ్యానికే పెను ముప్పుగా రాజకీయ పరిశీలకులు అభివర్ణిస్తున్నారు.

అమెరికా వంటి రెండు పార్టీల ప్రజాస్వామ్యంలోనే మూడో పార్టీ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతుంటే.. అతి పెద్ద ప్రజాస్వామ్యంగా ఘనతకెక్కిన భారత్‌లో ఏక పార్టీ వ్యవస్థను తీసుకురావాలన్న ఆలోచనల దిశగా ఆ పార్టీ సాగుతున్నదనేందుకు నడ్డా హూంకరింపులే నిదర్శనమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

కేంద్ర పార్టీ ఒకలా ఆలోచిస్తే రాష్ట్ర పార్టీగా తాము మరోలా ఎందుకు ఆలోచిస్తామనే పద్ధతుల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు 15 సీట్లు కూడా రావని, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి టీఆర్‌ఎస్సే ఉండదని శనివారం మీడియా చిట్‌చాట్‌లో చెప్పిన మాటలు కూడా ఇదే కోవలోకి వస్తాయని పలువురు అంటున్నారు.

ఇప్పటికే మహారాష్ట్రలో శివసేన పార్టీని అల్లకల్లోలం చేసి, ఆ పార్టీలో చీలిక తేవడం ద్వారా దొడ్డి దారిన అధికంలోకి వచ్చిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. కుట్రలతో, కుతంత్రాలతో ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ద్వారా దేశ రాజకీయ అస్థిత్వాన్నే ప్రమాదంలోకి బీజేపీ నెడుతున్నదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

బీజేపీ ముసుగు తీసేసిన నడ్డా

ఒక ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడపాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడటానికి ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. కానీ.. ఇదంతా లేకుండా ఒక్క బీజేపీ మాత్రమే దేశంలో ఉండేలా.. ఏక పార్టీ వ్యవస్థను తీసుకువచ్చే కుట్రల్లో భాగంగానే ఆ పార్టీ నాయకుల మాటలు ఉంటున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశాన్ని బీజేపీ ఎటువైపు నడిపించాలని భావిస్తున్నదో ఆ పార్టీ అధ్యక్షుడు నడ్డా స్పష్టంచేశారు. ఒకరకంగా ఇంతకాలం బీజేపీ వేసుకొన్న ముసుగును ఆయన తొలగించారు.

దేశంలో బీజేపీ ఒక్కటే మిగలబోతున్నదని, ఇతర రాజకీయ పార్టీలన్నీ అతిత్వరలో ధ్వంసమైపోతాయని నడ్డా ఆదివారం శాపనార్థాలు పెట్టారు. ఇతర పార్టీల్లో 30 ఏండ్లు పనిచేసిన సీనియర్ నేతలు కూడా బీజేపీలో చేరుతున్నారని బీహార్ రాజధాని పాట్నాలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. 'జాతీయ స్థాయిలో ఏ ఒక్క పార్టీ బీజేపీని ఎదుర్కొని నిలబడలేదు.

దేశంలో బీజేపీ మాత్రమే ఉంటుంది. ఇతర పార్టీలన్నీ త్వరలోనే ధ్వంసమైపోతాయి. మా పార్టీకి ఉన్నట్టు కాంగ్రెస్‌కు ఎలాంటి ప్రాంతీయ ఆకాంక్షలు లేవు. అందుకే ఆ పార్టీ దక్షిణాదిలో కూడా అంతరించిపోతున్నది. బీజేపీ ఒక సిద్ధాంతంపై ఆధారపడి నడుస్తున్నది. బీజేపీకి పార్టీ ఆఫీసులే శక్తి కేంద్రాలు' అని అన్నారు. బీజేపీతోనే దేశంలో మార్పు సాధ్యమని నడ్డా తెలిపారు. 'ఇతర పార్టీల్లో 20-30 ఏండ్లు పనిచేసినవారు కూడా అన్నీ వదిలేసి మా పార్టీలో చేరుతున్నారు. ఎందుకంటే దేశంలో బీజేపీతో మాత్రమే మార్పు సాధ్యమని అందరూ నమ్ముతున్నారు' అని చెప్పారు.

ఎనిమిదేండ్లుగా ఇదే పని

నిజానికి మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 2014 నుంచి ఆ పార్టీ భారత ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలను పూర్తిగా మార్చేసే పనిలోనే ఉన్నదని రాజకీయ వండితులు మొత్తుకొంటున్నారు. మోదీ ప్రధాని కాగానే రాష్ట్రాలకు మొదట ఇచ్చిన సందేశం సహకార సమాఖ్యగా పనిచేద్దామని.. కానీ, నిత్యం అందుకు విరుద్ధమైన పనులే చేస్తున్నారు.

గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అనేక చికాకులు సృష్టించిన ఉదంతాలు కండ్ల ముందటే ఉన్నాయి. అంతకంటే ప్రమాదకర కుట్ర ఇతర పార్టీలను చీల్చటం. ఇప్పటికే పదుల రాష్ట్రాల్లో అధికార పార్టీలను చీల్చి ప్రభుత్వాలను కూలదోసి, బీజేపీ అధికారంలోకి వచ్చిన వాస్తవం 140 కోట్ల భారతీయులకు తెలిసిందే. ఇదంతా ఇతర పార్టీలను బలహీనపర్చి క్రమంగా అవి అంతరించిపోయేలా చేసే కుట్రలో భాగమని మేధావులు అంటున్నారు.

దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపంతో ఆరిపోతున్న దీపంలా తయారైంది. ఈ పరిస్థితి కూడా బీజేపీ బాగా కలిసి వస్తున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార వికేంద్రీకరణ అంటూ తియ్యని మాటలు చెప్తున్న కేంద్రప్రభుత్వ పెద్దలు, ఆచరణలో మునుపెన్నడూ లేనంతగా అధికార కేంద్రీకరణకు పాల్పడుతున్నారన్న విమర్శలున్నాయి.

జీఎస్టీనే అందుకు ఉదాహరణగా చూపుతున్నారు. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ బీజేపీ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తున్నది. రాష్ట్రాల అధికారాలు హక్కులను క్రమంక్రమంగా లాగేసుకొంటూ దేశాన్ని ఏకకేంద్ర రాజ్యంగా మార్చేస్తున్నదని రాజ్యాంగ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే నడ్డా వ్యాఖ్యలు నిజమవుతాయని, దేశంలో బహుళ పార్టీ వ్యవస్థ అంతరించి ఏకపార్టీ వ్యవస్థ ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

# మరోసారి మోదీనే మా ప్రధానమంత్రి అభ్యర్థి.. స్పష్టం చేసిన అమిత్‌షా!

న్యూఢిల్లీ, ఆగష్టు 1: రాబోయే జనరల్ ఎలక్షన్స్‌లో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మళ్లీ మోదీనే ఉంటారని ఆ పార్టీ కీలక నేత కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పాట్నాలో జరిగిన బీజేపీ మోర్చాల రెండు రోజుల ఉమ్మడి జాతీయ కార్యవర్గం సమావేశంలో షా ఈ విషయాన్ని వెల్లడించారు.

పార్టీ శ్రేణులెవరూ గందరగోళానికి గురికావొద్దని, మోదీ ఎన్నికల నుంచి రిటైర్ అవబోతున్నారనే వార్తలు, పుకార్లను నమ్మొద్దన్నారు అమిత్?షా. అంతేకాకుండా 2024లో బీజేపీ-జేడీయూ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాయని ప్రకటించారు.

అయితే.. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ప్రధానమంత్రి అభ్యర్థుల అంశంపై చర్చజరిగినప్పుడు బీజేపీ తమ అభ్యర్థిని ఈసారి మారుస్తుందన్న ఊహాగానాలు వెలువడ్డాయి.

ఇదే దేశవ్యాప్తంగా ఇప్పుడూ హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారని, కొత్తవారికి చాన్స్ ఇస్తారన్న ఊహాగానాలు తరుచుగా వినిపిస్తున్నాయి.

కాగా, 2024లో బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్ర మోదీని ప్రకటించడం ద్వారా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ అధ్యక్షుడు అమిత్ షా గందరగోళానికి తెరదించినట్టయ్యింది.

దీనిపై బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ మాట్లాడుతూ.. 2024 లోక్‌సభ, 2025 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ కలిసి పోటీ చేస్తాయని అన్నారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోనే మళ్లీ దేశానికి ప్రధాని అవుతారని, 2024లో అలాగే 2025లో బీహార్‌లో కలిసి ఎన్నికల్లో పోరాడాలని నిర్ణయించుకున్నట్టు ఆయన వెల్లడించారు.

ఈ సమావేశంలో కాశ్మీర్‌కు చెందిన మహిళలు తయారు చేసిన త్రివర్ణ పతాకాన్ని సభ్యులందరికీ పంపిణీ చేశారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్‌లో ప్రజల ఆలోచనలు మారుతున్నాయని దీనిద్వారా సందేశం ఇచ్చే ప్రయత్నం చేశారు. దేశంలోని ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగురవేస్తామని హోంమంత్రి అమిత్ షా అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మోదీ ప్రభుత్వంలో అత్యధిక సంఖ్యలో గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, దళితులు మంత్రులుగా పనిచేశారని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి.. కుమారుడి పరిస్థితి విషమం..

వరంగల్, ఆగష్టు 1: లారీ కారు ఢీ కొన్న ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలో సోషల్ వెల్ఫేర్ గురుకులం సమీపంలో జాతీయ రహదారి 563పై ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని నేతావత్ తండాకు చెందిన నేతవత్ నాగేశ్వర రావు, భార్య కైక, తల్లి పోలి(65) ముగ్గురు ఆదివారం శుభకార్యానికి నర్సింహులపేటలోని కుమార్తె ఇంటికి వెళ్లారు. అనంతరం రాత్రి తిరిగి ఇంటికి వస్తుండగా సోషల్ వెల్ఫేర్ గురుకులం సమీపంలో ఖమ్మం వైపు నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి పోలి అక్కడికక్కడే మృతిచెందగా, నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలైయ్యాయి. భార్య కైకకు స్వల్ప గాయాలు కాగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉద్యమాలకు పుట్టినిల్లు లక్ష్మీదేవిపేట

-నూతన మండలంగా లక్ష్మీదేవిపేట ని ప్రకటించాలి
-ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి



ములుగు , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): లక్ష్మీదేవిపేటని చుట్టూ ప్రక్కల గ్రామాలను కలుపుకుని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి అన్నారు.

నూతన మండలం కొరకై గత వారం రోజులుగా లక్ష్మీదేవిపేట మండల సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షకి హాజరై మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ లక్ష్మీదేవిపేట నాడే మండలంగా ప్రకటించబడాల్సిన గ్రామం అని అన్నారు.సమిష్టిగా సాధిస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు.చుట్టు ప్రక్కల గ్రామాలను కలుపుకుని నూతన మండలంగా ఏర్పాటు చేస్తే పరిపాలనా పరంగా ప్రజలందరి సౌలభ్యంగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలోనే తక్కువ మండలాలు ఉన్న ములుగు జిల్లాలో మండలాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజల ఇష్టం మేరకు నూతన మండలాలు ఏర్పాటు చేయాలని అన్నారు.15గ్రామ పంచాయతీలు,7 ఓఖఅ లు ఉన్న లక్ష్మీదేవిపేట గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపేట మండల సాధన సమితి నాయకులు సూర్యనేని మురళీధర్ రావు,ఎర్రబెల్లి గోపాల్ రావు,గట్టు కుమారస్వామి, తండ రమేష్, అంతటి రాము,ముడిగె రాజ్ కుమార్,కారుపోతుల యాదగిరి, పత్తిరి దశరథం, అల్లం కుమారస్వామి, పోరిక సీతారాం, అంతగిరి రాజు, గట్టు రాజయ్య, గడ్డం రమేష్,బొడ్డుపెల్లి స్వామి,పోలం తిరుపతి,షిరాజ్,మడిపోజు రాధాకృష్ణ,రవి,చిన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగసాని కృష్ణారెడ్డి గారి తల్లి తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కుసుమ జగదీశ్వర్



ములుగు , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల ఏటూరు నాగారం మండలానికి చెందిన గంగసాని కృష్ణారెడ్డి గారి తల్లి గంగసాని తిరుపతమ్మ పరమోపదించిన విషయం తెలుసుకొని ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి మరియు ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ గారు తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వీరితో పాటుగా గంగసాని సుబ్బారెడ్డి గంగసాని కృష్ణారెడ్డి గంగసాని వేణు రెడ్డి గంగసాని సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు

# అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ను ప్రోత్సహించే లక్ష్యంతో 'చాబహార్ డే' నిర్వహణ

న్యూఢిల్లీ, ఆగష్టు 1: మధ్య ఆసియా దేశాల మార్కెట్లను అనుసంధానం చేస్తూ నిర్మించిన అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ( ఎఔౠఅ) వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఇండియా పోర్ట్స్ గ్లోబల్‌తో కలిసి ముంబైలో ఈ రోజు కేంద్ర రేవులు, నౌక, జలమార్గాల మంత్రిత్వ శాఖ 'చబహార్ డే' ని నిర్వహించింది. రష్యా, యూరప్‌లకు చేరుకోవడానికి మరియు మధ్య ఆసియా మార్కెట్‌లలోకి ప్రవేశించడానికి ఎక్సిమ్ నౌకలకు పడుతున్న సమయాన్ని తగ్గించడానికి భారతదేశం అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ( ఎఔౠఅ) నిర్మాణానికి చొరవ చూపింది. ఈ మార్గంలో ఇరాన్‌లో ఉన్న చాబహార్ రేవు ఈ ప్రాంతానికి, ముఖ్యంగా మధ్య ఆసియా దేశాల వాణిజ్య రవాణా కార్యకలాపాలను అనుసంధానం చేస్తుంది.

కార్యక్రమంలో కేంద్ర రేవులు, నౌక, జలమార్గాల మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద ఎస్సో నాయక్, కజకస్తాన్ రాయబారి నూర్లన్ జగస్బయేవ్, కిర్గిజ్స్తాన్ రాయబారి అసేన్ ఇసావ్, తజికిస్తాన్ రాయబారి లుక్మోన్ బోబోకలోంజోడా, తుర్క్మెనిస్తాన్ రాయబారి షాలర్ గెల్దినాజరోవ్, ఉజ్బెకిస్తాన్ రాయబారి దిల్షోద్ అఖతోవ్, పీఎంఓలో రేవులు ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ జలీల్ ఇస్లామీ,ఆఫ్ఘనిస్తాన్ కాన్సల్ జనరల్ జాకియా వార్డక్, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ కాన్సుల్ జనరల్ అలీఖానీ, ఇరాన్ దేశ అంతర్జాతీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సలహాదారు మసూద్ ఒస్తాద్ హోస్సేన్, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ జలోటా, ఐపీజీఎల్ ఎండీ శ్రీ సునీల్ ముకుందన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ సర్బానంద సోనోవాల్ చాబహార్‌లోని షాహిద్ బెహెష్టి రేవును అనుసంధాన రవాణా కేంద్రంగా అభివృద్ధి చేసి మధ్య ఆసియా దేశాలకు చేరుకోవడానికి అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ను భారతదేశం ఉపయోగిస్తుందని అన్నారు. షాహిద్ బెహెష్టి పోర్ట్ మరియు చబహార్ ఫ్రీ ట్రేడ్ జోన్ అందిస్తున్న ఉపయోగించుకోవాలని ఆయన వ్యాపార, రవాణా సంస్థలకు ఆయన సూచించారు . భారతదేశం నుండి ఇరాన్ మరియు మధ్య ఆసియా దేశాలకు చౌకైన, తక్కువ, వేగవంతమైన మరియు మరింత నమ్మకమైన మార్గాన్ని రూపొందించడానికి రవాణా సమయాన్ని మరియు ఖర్చు మరింత తగ్గించడానికి తగిన సూచనలతో ముందుకు రావాలని ఆయన ప్రతినిధులు, సంబంధిత వర్గాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

వాణిజ్యాన్ని పెంచడంలో అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ను చాబహార్ అనుసంధానం చేయడం వల్ల తమ ప్రాంతాల్లో ఎక్సిమ్ వ్యాపారం ఏవిధంగా పెరుగుతుందన్న అంశాన్ని మధ్య ఆసియా దేశాల ప్రతినిధులు వివరించారు.




# జీడిమెట్లలో నివాసముండే రాకేష్ గౌడవెల్లిలో అదృశ్యం..



మేడ్చల్, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): జీడిమెట్లలో నివాసముండే కురుమూర్తి వృత్తి రీత్యా భవన నిర్మాణ పనుల కార్మికుడిగా పనిచేస్తుంటాడు వృత్తి పనిలో బాగంగా మేడ్చల్ మండలం లోని గౌడవెల్లి గ్రామంలో తన కుమారుడు రాకేష్ ను కూడా కురుమూర్తి పని దగ్గరకి తీసుకువచ్చాడు. రాకేష్ మూగ వ్యక్తి అవటంతో ఎటు వెళ్ళలేక తన తండ్రితో పాటు ప్రతిరోజూ పని దగ్గర ఉంటాడు. జూలై 29 మధ్యాహ్నం 2 గంటల తరవాత తమ కుమారుడు రాకేష్ 18సం తప్పి పోయాడని మేడ్చల్ పోలీసులకు జూలై 30న ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు స్పందించి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి తప్పిపోయిన వ్యక్తి రాకేష్ ను 2 రోజులుగా గాలిస్తున్నారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. రాకేష్ ఎక్కడైనా కనపడితే 9676384472 లేదా 94906 17225 మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా రాకేష్ తల్లిదండ్రులు కోరుతున్నారు..

# ప్రైవేట్ హాస్పిటల్‌లో చెలరేగిన మంటలు.. ఎనిమిది మంది మృతి



న్యూఢిల్లీ, ఆగష్టు 1: మధ్యప్రదేశ్‌ని జబల్‌పుర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. దామోహ్ నాకా ప్రాంతంలో ఉన్న న్యూలైఫ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. చనిపోయినవారిలో ఐదుగురు రోగులు, ముగ్గురు ఆసుపత్రి సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. మరో తొమ్మిదిమంది గాయపడ్డారు.

ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆస్పత్రిలోని రోగులు భయాందోళనకు గురయ్యారు. హాహాకారాలు చేస్తూ.. పరుగులు తీసినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది వెంటనే ఆసుపత్రి వద్దకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఆస్పత్రిలోని రోగులను బయటకు తరలించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# పార్కుల సుందరీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే కాలేరు



హైదరాబాద్, ఆగష్టు 1: పార్కుల సుందరీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయలకు అతీతంగా నియోజకవర్గంలోని పార్క్‌లను అభివృద్ధి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బర్కత్‌పురలోని హౌజింగ్‌బోర్డు పార్క్‌లో సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హార్టికల్చర్ అధికారులతో పర్యటించి పార్క్‌లోని సమస్యలను వాకర్స్‌లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బర్కత్‌పుర హౌజింగ్‌బోర్డు కాలనీలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్క్ ద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణం చేపట్టాలని, పార్క్‌లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అదే విధంగా సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, పుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని ఆయన సూచించారు.

హౌజింగ్‌బోర్డు పార్క్‌లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్, టీఆర్ఎస్ నాయకుడు దిడ్డి రాంబాబు, హార్టికల్చర్ అధికారులు, డాక్టర్ ఓం ప్రకాశ్‌యాదవ్, అధ్యక్షుడు ఎర్ర భీష్మా, ప్రధాన కార్యదర్శి కె.సదానంద్, దాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడికి మంకీపాక్స్ పాజిటివ్..! 20 మంది క్వారంటైన్‌కు తరలింపు..!!

తిరువనంతపురం , ఆగష్టు 1: మంకీపాక్స్ లక్షణాలతో కేరళకు చెందిన 22 సంవత్సరాల యువకుడు ఆదివారం మరణించిన విషయం తెలిసిందే. సోమవారం టెస్టుల ఫలితాలు వెలువడగా.. మంకీపాక్స్ పాజిటివ్‌గా తేలిందని అధికార వర్గాలు తెలిపాయి. సదరు యువకుడు ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన విషయం తెలిసిందే. నమూనాలను జూలై 19న యూఏఈలో సేకరించగా.. 21న భారత్‌కు తిరిగి వచ్చాడు. 27న త్రిసూర్‌లోని ఓ ఆసుపత్రిలో చేరాడు. ఆ యువకుడి నమూనాలను సేకరించి పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎం)కి పంపగా.. సోమవారం రిపోర్టుల్లో పాజిటివ్‌గా వచ్చినట్లు సమాచారం ఇచ్చారు.

అయితే, యూఏఈలో సేకరించిన నమూనాల్లోనూ పాజిటివ్‌గా తేలినట్లు తెలిసింది. యువకుడి మృతి నేపథ్యంలో 20 మందిని ప్రస్తుతం క్వారంటైన్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు, స్నేహితులు సహా అందరినీ క్వారంటైన్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. అయితే, మృతుడికి కేవలం పది మందితోనే కాంటాక్ట్ ఉన్నదని అధికారులు ధ్రువీకరించారు. ప్రస్తుతం భయాందోళనపడాల్సింది ఏమీ లేదని, ఇప్పటివరకు 20 మందిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు ఆరోగ్యశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు రెంజిని తెలిపారు.

# సెంట్రల్ జూ అథారిటీ 39వ సమావేశం



న్యూఢిల్లీ, ఆగష్టు 1: సెంట్రల్ జూ అథారిటీ 39వ సమావేశం ఈరోజు న్యూ ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్‌లో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి లీనా నందన్ తో సహా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అధికారులు; అడవుల డైరెక్టర్ జనరల్, ప్రత్యేక కార్యదర్శి శ్రీ చంద్ర ప్రకాష్ గోయల్ , వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ఎస్ పి యాదవ్, అదనపు డైరెక్టర్ జనరల్ (వైల్డ్ లైఫ్) శ్రీ బివాష్ రంజన్, అదనపు కార్యదర్శి, ఆర్థిక సలహాదారు శ్రీ ప్రవీర్ పాండే పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రతినిధులు, ఇతర సభ్యులు హాజరయ్యారు.

రెండు ప్రచురణల ఆవిష్కరణ -నేషనల్ స్టడ్‌బుక్ ఫర్ స్నో లెపర్డ్, సిజెడ్ఏ త్రైమాసిక వార్తాలేఖసిజెడ్ఏ ద్వారా 2021-22 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యకలాపాల గురించి సభ్యులకు ఈ సమావేశంలో వివరించారు

-18 జంతు ప్రదర్శన శాలలను సమీక్షించారు. 10 మాస్టర్ ప్లాన్లకు అంగీకరించారు

- బ , ా ం ి తీ య ి ం జంతుప్రదర్శనశాలలలో సంరక్షణ, పెంపకం, పరిరక్షణ పరిజ్ఞానం ప్రయోజనాల కోసం 69 జాతీయ, 10 అంతర్జాతీయ జంతువుల సేకరణ/బదిలీ చేశారు

-జంతుప్రదర్శనశాలల నిర్వహణ సమర్థత మూల్యాంకనం (ఎంఈఈ-జూ) (ప్రపంచంలో మొదటిసారి) 39 గుర్తింపు పొందిన జంతుప్రదర్శనశాలలలో (పెద్ద, మధ్యస్థ జంతు ప్రదర్శనశాలలు) చేపట్టారు.

-12 మార్చి 2021న గౌరవనీయులైన ప్రధానమంత్రి ప్రారంభించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలో దేశవ్యాప్తంగా ఉన్న జంతుప్రదర్శనశాలలు చురుకుగా పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమం ఇప్పటి వరకు, 72 జంతుప్రదర్శనశాలలను 72 వారాల పాటు రోజువారీగా హైలైట్ చేస్తూ 72 జంతుప్రదర్శనశాలలను కవర్ చేసింది. ఈ కార్యక్రమాల ఇతివృత్తం - పరిరక్షణ నుండి కలిసి ఉండడం వరకు: ప్రజలతో అనుసంధానం

- సిజెడ్ఏ, అంతరించిపోతున్న జాతుల కోసం ప్రతిపాదిత నేషనల్ రెఫరల్ సెంటర్-వైల్డ్‌లైఫ్ బయో-బ్యాంకింగ్ కార్యక్రమాలతో సహా శాస్త్రీయ సంస్థల మధ్య పరిశోధన సహకారాలు చేపట్టాలని ఈ ప్రతిపాదిత కార్యకలాపాలలో ఒకటి.

-జూ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జూ-ఎంఐఎస్)- సిజెడ్ఏ కి చట్టబద్ధమైన రిపోర్టింగ్, ప్రతిపాదన సమర్పణలను సులభతరం చేయడానికి అభివృద్ధి చేసిన వెబ్ అప్లికేషన్

- బ , ా ం ి తీ య ి ం జంతుప్రదర్శనశాలలు అత్యాధునిక పరిశోధనలతో పరిరక్షణకు ఒక గొప్ప శక్తిగా మారేలా చేయడానికి విజన్ ప్లాన్ 2021-31తో జంతుప్రదర్శనశాలలు చేపట్టిన కార్యకలాపాలను సమలేఖనం చేయడానికి చర్యలు ప్రారంభమయ్యాయి. అన్ని వయసుల ప్రజలకు సందర్శకులుగా అనుభూతిని కలిగించే కేంద్రాలుగా జూలు.

- రెడ్ పాండా, గౌర్, మంచు చిరుత, ఇండియన్ చెవ్రోటైన్, రెడ్ పాండా, వెస్ట్రన్ ట్రాగోపాన్ వంటి జీవజాతుల పరిరక్షణకు కార్యక్రమాలు

ఈ సమావేశంలో టెక్నికల్ కమిటీ, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సిఫార్సులను సమీక్షించి ఆమోదించారు. ఇతర చర్చల్లో సెంట్రల్ జూ అథారిటీ వార్షిక నివేదిక (2021-22), ఇండియన్ జూ మధ్య జంతువుల సేకరణ/బదిలీ ప్రతిపాదనలు ఉన్నాయి.

ప్రముఖ వ్యక్తులతో కూడిన భారతీయ జంతుప్రదర్శనశాలలకు రాయబారులను గుర్తించే ప్రతిపాదనపై కూడా చర్చించారు. జంతుప్రదర్శనశాలలు చేపట్టే పరిరక్షణ కార్యక్రమాలకు మద్దతును పొందడంతోపాటు ఈ రంగంలో బహుళ రంగాల జాతీయం, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం జరిగింది.

# కామన్వెల్త్ క్రీడలు 2022లో వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ కు మొదటి స్వర్ణాన్ని వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను సాధించిన తర్వాత ఇపుడు రెండవ బంగారు పతకాన్ని గెలుచుకున్న జెరెమీ

న్యూఢిల్లీ, ఆగష్టు 1: కామన్వెల్త్ గేమ్స్‌లో ఆదివారం జరిగిన 67 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో మిజోరంకు చెందిన 19 ఏళ్ల జెరెమీ లాల్రిన్నుంగా భారత్‌కు రెండో స్వర్ణం అందించాడు. జెరెమీ గేమ్స్‌లో మొత్తం 300కిలోలు (స్నాచ్‌లో 140కిలోలు + అడఏలో 160కిలోలు) ఎత్తాడు, ఇది సిడబ్ల్యూజి రికార్డు. ఈ పోటీల్లో భారత్‌కు ఇది ఐదో పతకం కాగా రెండో స్వర్ణం. రాష్ట్రపతి శ్రీమతి. జెరెమీ సాధించిన విజయానికి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర క్రీడా మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ తో పాటు దేశం నలుమూలల అభినందనల వెల్లువ కురిసింది.

అంతకుముందు, మీరాబాయి చాను కామన్వెల్త్ గేమ్స్ 2022లో మహిళల 49 కేజీల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో మొత్తం 201 కేజీలను ఎత్తడం ద్వారా భారతదేశానికి మొదటి బంగారు పతకాన్ని సాధించింది. పురుషుల 55 కేజీల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో సంకేత్ సర్గర్ రజతం సాధించాడు. మహిళల 55 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో బింద్యారాణి దేవి రజత పతకాన్ని గెలుచుకోగా, పురుషుల 61 కిలోల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో గురురాజా పూజారి కాంస్యం సాధించారు.

రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము జెరెమీకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ట్వీట్ చేశారు.

"కామన్వెల్త్ గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టింగ్‌లో స్వర్ణం గెలిచినందుకు జెరెమీ లాల్రిన్నుంగాకు అభినందనలు. ఈవెంట్ సమయంలో గాయపడినప్పటికీ మీ ఆత్మవిశ్వాసం మిమ్మల్ని చరిత్ర సృష్టించడానికి, లక్షలాది మందికి స్ఫూర్తిని కలిగించేలా చేసింది. మీ పోడియం ముగింపు భారతీయులకు గర్వంగా నిలిచింది. మీకు ఇలాంటి కీర్తి క్షణాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను. " అని రాష్ట్రపతి ట్వీట్ లో పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జెరెమీ లాల్రిన్నుంగా తన మొట్టమొదటి కామన్వెల్త్ క్రీడలలో స్వర్ణ పతకం సాధించి, కామన్వెల్త్ గేమ్స్ రికార్డు సృష్టించినందుకు అభినందించారు. మన యువశక్తి చరిత్ర సృష్టిస్తోంది' అని ప్రధాని ట్వీట్ చేశారు. చిన్న వయస్సులోనే జెరెమీ అపారమైన గౌరవాన్ని, కీర్తిని తెచ్చిపెట్టారని అన్నారు. ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు ప్రధాన మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు."

అంతకుముందు, బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడలు 2022లో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చానును ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. ఒక ట్వీట్‌లో, ప్రధాని ఇలా అన్నారు; "అసాధారణమైన మీరాబాయి చాను భారతదేశాన్ని మరోసారి గర్వించేలా చేసింది! బర్మింగ్‌హామ్ గేమ్స్‌లో ఆమె స్వర్ణం గెలిచి కొత్త కామన్వెల్త్ రికార్డును నెలకొల్పినందుకు ప్రతి భారతీయుడు సంతోషిస్తున్నాడు. ఆమె విజయం అనేక మంది భారతీయులకు, ముఖ్యంగా వర్ధమాన క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది."

బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టింగ్ 67 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించిన జెరెమీ లాల్రినుంగను క్రీడా మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. "సిడబ్ల్యూజి 2022లో పురుషుల 67 కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో జెరెమీ స్వర్ణం ఖేలో ఇండియా నుండి టాప్స్ కోర్ గ్రూప్‌కి ఎదగడానికి గొప్ప ఉదాహరణ" అని శ్రీ ఠాకూర్ ట్వీట్ చేశారు. జెరెమీ ఆటల రికార్డును కూడా బద్దలు కొట్టినట్లు మంత్రి తెలిపారు. అతడిని చూసి భారతదేశం గర్విస్తోందని అన్నారు.

అంతకుముందు శ్రీ ఠాకూర్ మీరాబాయి చానుని అభినందిస్తూ, ట్వీట్ చేస్తూ, "మీరాబాయి చాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్వర్ణం, మహిళల 49 కేజీల స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్, మొత్తం లిఫ్ట్‌లో కొత్త ఆటల రికార్డును సృష్టించింది. మీ అద్భుతమైన ప్రదర్శనతో మీరు భారతదేశాన్ని మళ్లీ అగ్రస్థానంలో నిలిపారు. " అని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన .. డాక్టర్ నిరంజన్



మహబూబాబాద్, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలంలోని గంట్లకుంట గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది .ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ నిరంజన్ గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది . వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈగలు, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల భాస్కర్ పంచాయితీ కార్యదర్శి అశోక్, ఏఎన్ఎం నాగజ్యోతి, ఆశా వర్కర్లు జిలకర రాధిక, ఎనగందుల శోభ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆటో కార్మిక యూనియన్ల భారీ ర్యాలీ




వరంగల్, ఆగష్టు 1: నేడు ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని TADU & నవ తెలంగాణ ఆటో యూనియన్ TRSKV (అనుబంధం) వారి ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్‌అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం నర్సంపేట పట్టణంలోని ఆటో కార్మికులందరితో కలిసి కేక్ కట్ చేసుకొని వేడుకలు జరుపుకుని శుభాకాంక్షలను తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, TRSKV రాష్ట్ర నాయకురాలు, జిల్లా అధ్యక్షులు ఉ నాయకులు, ఆటో యూనియన్ అధ్యక్షులు, TADUయూనియన్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైన్ల మోత.. మరింత పెరగనున్న జరిమానాలు..!?

హైదరాబాద్, ఆగష్టు 1: ఒకప్పుడు ట్రాఫిక్ పోలీసులు ప్రదాన కూడళ్లలో పలు ట్రాఫిక్ పాయింట్లలో వాహనాలను తనిఖీలు చేసేవారు. నిభంధనలు ఉల్లంగిస్తే ఫైన్లు రాసేవారు. కానీ ఇప్పుడు అదునాతన సాంకేతిక సహాయంతో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానాలు విధిస్తున్నారు. ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులందరికి కెమేరాలు అందజేశారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాన్ని అప్పుడే కెమేరాలతో క్లిక్ మనిపించి నిబంధనలకు అనుగుణంగా ఈ-చలాన్ విధిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరం చేయాలనే ఉద్దేశంతో వచ్చే నెల ఒకటి నుంచి జరిమానాలు మరింత భారీగా పెరుగనున్నట్లు సమాచారం. రవాణాశాఖ ప్రతిపాధనలకు ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. దీంతో పాటు మైనర్లకు లౌసెన్స్ లేనివారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు, యజమానులకు జరిమాన విధించడమే కాకుండా జరిమానాలు వేస్తున్నారు. ఈ జరిమాన సొమ్మును మరింత పెంచనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఉన్న సాధారన చేతి కెమేరాలే కాకుండా షర్టు బటనుకు చిన్నపాటు కెమేరాలు వచ్చాయి. ట్రాఫిక్ ఉల్లంగించిన సమయంలో పోలీస్ సిబ్బంది ఫోటోలు తీస్తుండడంతో అది చూసిన వాహనదారులు గొడవలు పడుతున్నారు. దీంతో షర్టుకు పెట్టుకునే ఆదునిక కెమేరాలను వీరికి అందజేస్తున్నారు.

నమోదు అవుతున్న కేసుల్లో రాంగ్ పార్కింగ్ అధికంగా ఉంటున్నాయి. పార్కింగ్‌కు ప్రత్యేకించి స్థలం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తుతుందని వాహన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల తప్ప ఎక్కడా పార్కింగ్ స్థలాలు అందుబాటులో లేవు. క్షణాల వ్యవదిలో పనిపూర్తి చేసుకునే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఇష్టం వచ్చినట్లు ఫైన్లు విధించడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నేటి నుంచి పట్టాభిషేక మహోత్సవాలు

తిరుపతి, ఆగష్టు 1: తిరుపతిలోని వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామివారి పట్టాభిషేక మహోత్సవాలు రేపటి నుంచి 4వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఆగష్టు 2న అంకురార్పణంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని, మొదటిరోజు సేనాధిపతి ఉత్సవం జరుగనున్నదని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఆగష్టు 3న ఉదయం యాగశాల పూజ, స్నపనతిరుమంజనం సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ, 6 గంటలకు శ్రీ సీతారామ శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు హనుమంత వాహనసేవ నిర్వహించనున్నామని తెలిపారు.

4న ఉదయం యాగశాల పూజ, స్నపనతిరుమంజనం అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా జరుపనున్నట్లు వివరించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారని పేర్కొన్నారు.

దంపతులురూ.300 చెల్లించి శ్రీరామ పట్టాభిషేకం ఆర్జిత సేవలో పాల్గొనవచ్చని చెప్పారు. మూడు రోజుల పాటు టీటీడీ హిందూధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయని వివరించారు.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.. సీఎం జగన్



అమరావతి, ఆగష్టు 1: రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ? అన్ని రకాల పనులకు నిధులు సక్రమంగా విడుదలవుతున్నాయని, త్వరగా బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జగన్ ఆదేశించారు. విశాఖలో 1.24 లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు అన్ని రకాలుగా సన్నాహాలు చేస్తున్నామన్నారు.

అక్టోబర్ నెలాఖరుకల్లా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఆప్షన్ త్రీ కింద ఎంపిక చేసిన ఇళ్ల నిర్మాణాలు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 15-20 రోజుల్లో మొత్తం 1.4 లక్షల ఇళ్లు సిద్ధమవుతాయని అధికారులు తెలిపిన టిడ్కో ఇళ్ల నిర్మాణంపై కూడా సీఎం జగన్ చర్చించారు. ఈ సమీక్షలో ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ డీ దొరబాబు, సీఎస్ సమీర్ శర్మ, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఇంధన శాఖ స్పెషల్ సీఎస్‌కే విజయ్ ఆనంద్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ ఎన్‌సీసీఎల్ భరత్ గుప్తా పాల్గొన్నారు.

సాహితీ కిరణం ఆహ్వానము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో
స్వర్గీయ దిట్టకవి రామయోగి దీక్షితులు రచించిన
'రుక్మిణీపతి శతకం' మలిముద్రణ
(పరిష్కర్త : దిట్టకవి వెంకట సత్యగోపాలబాబు)
ఆవిష్కరణ సభ



ముఖ్యఅతిథి : డా॥కె.వి.రమణాచారి ఐ.ఎ.ఎస్.(రి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
ఆవిష్కర్త : డా॥బొల్లినేని భాస్కరరావు
మేనేజింగ్ డైరెక్టర్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్
సభాధ్యక్షులు : ఆచార్య వెలుదండ నిత్యానందరావు
ఆచార్యులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి : డా॥మామిడి హరికృష్ణ
సంచాలకులు, భాషాసాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం
గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు, సాహితీకిరణం మాసపత్రిక
సభాప్రారంభకులు : శ్రీ పొత్తూరి సుబ్బారావు
సంపాదకులు, సాహితీకిరణం మాసపత్రిక
ఆత్మీయ అతిథులు : శ్రీ పింగళి వేంకటకృష్ణారావు
విశ్రాంత అధ్యాపకులు, శాతవాహన కళాశాల, విజయవాడ
ప్రముఖ కవి, పండితులు
డా॥ఎల్లాప్రగడ రామకృష్ణారావు
విశ్రాంత అధ్యాపకులు, ప్రముఖ సాహితీవేత్త
డా॥రాపోలు సుదర్శన్
ప్రముఖ సాహితీవేత్త
పుస్తక పరిచయం : డా॥మలుగ అంజయ్య
విశ్రాంత అధ్యాపకులు, అవధానులు
సభానిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సలహాదారు, సాహితీకిరణం మాసపత్రిక
సాంస్కృతిక కార్యక్రమం
శ్రీ శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమి డైరెక్టర్ & సంగీత గురువు
శ్రీమతి చిల్లా శివపార్వతి శిష్యబృందంచే సంగీత విభావరి
తేది& సమయం 04.08.2022, గురువారం సా॥5.30 ని॥లకు
వేదిక: రవీంద్రభారతి సమావేశమందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్
దిట్టకవి కుటుంబం
సాహితీకిరణం
శ్రీమతి పి.జయలక్ష్మి - మేనేజర్
శ్రీ వి.వి. రాఘవరెడ్డి - సలహాదారులు

# టీఆర్ఎస్ పాలనలోనే యాదవుల అభివృద్ధి : మంత్రి తలసాని



వరంగల్, ఆగష్టు 1: టీఆర్ఎస్ పాలనలోనే యాదవులు అభివృద్ధి చెందారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హనుమకొండలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

యాదవుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

జనాభా పరంగా యాదవుల సంఖ్య చాలా పెద్దది. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఉచితంగా విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.

మీ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్‌ను బంగారు మయం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. గత ప్రభుత్వాలు యాదవుల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. వరంగల్‌లో యాదవుల సంక్షేమ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అన్నాదమ్ముల మధ్య ఆస్తి వివాదం.. పసి బిడ్డను ట్రాక్టర్ ముందు పడేసిన మహిళ

లక్నో, ఆగష్టు 1: అన్నాదమ్ముల మధ్య ఆస్తి వివాదం నేపథ్యంలో ట్రాక్టర్‌ను నిలువరించేందుకు ఒక మహిళ తన పసి బిడ్డను టైర్ ముందు పడేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కల్నల్‌గంజ్ పోలీస్ సర్కిల్ పరిధిలోని లాలే మౌ గ్రామానికి చెందిన అన్నాదమ్ముల మధ్య పొలం పంపకాల విషయంపై వివాదం నెలకొంది. అయితే వారిలో ఒకరు తన ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నేందుకు ఆదివారం ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో ఆ ట్రాక్టర్‌ను నిలువరించేందుకు వారిలో ఒకరి భార్య ప్రయత్నించింది. తన చేతుల్లో ఉన్న పాపను ట్రాక్టర్ టైర్ ముందు పడేసింది.

అయితే ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి వెంటనే బ్రేకులు వేసి నిలిపివేయడంతో ఆ పసి పాపకు ప్రమాదం తప్పింది. అనంతరం ఆ మహిళ పాపను తీసుకుని ఎత్తుకుంది. ట్రాక్టర్‌పై ఉన్న వ్యక్తితో ఘర్షణకు దిగింది.

కాగా, ఆ సమయంలో అక్కడ ఉన్న ఒకరు మొబైల్‌లో ఈ వీడియోను రికార్డు చేయడంలో ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ మహిళ తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియో పోలీసుల దృష్టికి కూడా వెళ్లింది. దీంతో దీనిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని గోండా ఎస్పీ ఆకాష్ తోమర్ తెలిపారు.

# చేనేతకు అండగా తెలంగాణ ప్రభుత్వం

## - తెరాస జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్



ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా తెలంగాణలో నేత కార్మికులకు బీమా పథకం పథకాన్ని తీసుకురావడం చాలా గొప్ప విషయమని తెలంగాణ ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తెరాస జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రైతు బీమా తరహాలోనే నేతన్న బీమా పథకం అమలు చేనేత కార్మికులపై తెలంగాణ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఉద్ఘాటించారు. ఈనెల 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం రోజున ఈ పథకం ప్రారంభం కానున్నదని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 80 వేల మంది నేత కార్మికులకు లబ్ధి కానున్నదని తెలిపారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, స్వరాష్ట్రంలో నేతన్నకు తగిన గౌరవం దక్కేలా ఈ పథకం ఉందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన, పేద వర్గాలకు అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో గొప్ప అభివృద్ధి సాధిస్తున్నదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు లక్ష్మణ్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.




# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-8 విజయవంతం.

## - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటుఅధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-8 కార్యక్రమాలో జిల్లా వ్యాప్తంగా× 28మంది(బాలురు-26,బాలికలు-02 బాలకార్మికులను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని అన్నారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడంజరుగుతుందన్నారు.వీధి బాలలను చూసినప్పుడు, డయల్ 100 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు..

# గొల్ల కుర్మల సంక్షేమానికి టీఆర్ ఎస్ ప్రభుత్వం పెద్దపీట.. సంక్షేమ మంత్రి కొప్పుల



కరీంనగర్ , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కుర్మల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గొల్లకుర్మలకు గొర్రెలు, మేకలు పెంచుకునే స్థలాలకు సంబంధించి 127 మంది లబ్ధిదారులకు వారి పేరుపై చేసిన పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ ప్రభుత్వం గొల్ల కుర్మల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి ఆర్థిక అభివృద్ధికి.. గొర్రెల యూనిట్లను సబ్సిడీ ద్వారా అందించేందుకు సీఎం కేసీఆర్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రభుత్వ పథకాలను గొల్ల కుర్మలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాగా, కమ్మర్ ఖాన్ పేట, అబ్బాపూర్, పెరకపల్లి, లంబాడీ తండా, ఆర్నకొండ గ్రామాల గొల్ల, కుర్మ సోదరులు 50 ఏళ్లుగా గొర్రెలు మేకలు పెంచుకొనే స్థలంపై తమకు ఎలాంటి హక్కులు లేవని గత ఏడాది తన దృష్టి తెచ్చారన్నారు. దీంతో వారి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి 156 సర్వే నెంబరులోని 153 ఎకరాల భూమిని 127 మంది లబ్ధిదారుల పేరు మీద పట్టాలు చేయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, జెడ్పీటీ-సీ బొద్దుల లక్ష్మణ్, ఎంపిపి కుస్కుంట్ల రమాదేవితోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా

హైదరాబాద్, ఆగష్టు 1: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే మా ఎజెండా అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం నియోజకవర్గానికి చెందిన పలు స్వచ్ఛంద సంఘాలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లైన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకున్నారు.

చట్టసభలో 50 శాతం బీసీ రిజర్వేషన్ కోసం విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అన్వర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు.

వరదనీటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గాజులరామారం డివిజన్ బాలాజీ లే ఔట్, ప్రిస్టిన్‌ప్లేస్‌కు చెందిన సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని అందించారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ శ్రీవాసవి ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు. జీడిమెట్ల 132 డివిజన్ ఎంఎన్‌రెడ్డి కాలనీ ఫేస్-1లో రూ. 10 లక్షలు వెచ్చించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరి కావడంతో ఎమ్మెల్యేను సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్‌కి చెందిన ఝాన్సీ లక్ష్మీభాయ్ శ్రీనివాస్‌లకు దళిత బంధు పథకం కింద జిరాక్స్-స్టేషనరీ షాప్ ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే కేపీ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సూరారం డివిజన్ స్కందానగర్‌లో బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాచుపల్లి నుంచి మల్లంపేట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయంగా మారడంతో దానిని మరమ్మతులు చేయాలని కోరుతూ వచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే నేరుగా వెళ్లి సందర్శించి పరిశీలించారు. రోడ్డు మరమ్మతులకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మియాపూర్ నరేన్ గార్డెన్ కన్వెన్షన్ సెంటర్‌లో కాపు సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాపుల ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, గాంధీ, క్రిష్ణారావులు హాజరయ్యారు.

# ఏజెన్సీ ప్రాంతంలో వరద ముంపుకు గురైన ఆదివాసీ గిరిజనులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం : ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

**- దుమ్ముగూడెం మండలంలో వరద ముంపుకు గురైన 400 ఆదివాసి కుటుంబాలకు ఉచితంగా నిత్యావసర వస్తువుల పంపిణీ, మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులు**

**- ఆపద కాలంలో వరద ముంపు భాదితులకు అండగా నిలుస్తున్న నవ భారత్ కంపెనీ సేవలు మరువలేనివి**



భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 01 (నేటినిజం ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ సూచనల ప్రకారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని వరద ముంపుకు గురైన గ్రామాల నుండి 400 ల కుటుంబాలను గుర్తించి వారికి ఒక్కక్క కుటుంబానికి రెండు వేల రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు మరియు ఉచితంగా వైద్య చికిత్సలు చేసి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ డా. వినీత్.జి ఐపిఎస్ మాట్లాడుతూ నవ భారత్ కంపెనీ,పాల్వంచ యాజమాన్యం సహకారంతో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో వరద ముంపుకు గురై అవస్థలు పడుతున్న 850 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నవ భారత్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెగా వైద్య శిబిరానికి సహకరించిన దుమ్ముగూడెం ప్రాథమిక వైద్య కేంద్రం మరియు భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. చర్ల, దుమ్ముగూడెం, మండలాల్లో వరద ముంపు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసులకు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. అనంతరం ఏఎస్పి భద్రాచలం రోహిత్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ భారీ వరదలు సంభవించినా ఏ ఒక్క జీవాన్ని కోల్పోకుండా ఇతర శాఖల సమన్వయంతో దుమ్ముగూడెం పోలీసులు చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంత గిరిజనుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజు, ఐపిఎస్, నవ భారత్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసమూర్తి, దుమ్ముగూడెం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు వసుంధర, సిఐ రమేష్ ఎస్సైలు రవి, కేశవ, సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్‌సభలో పచ్చి వంకాయను కొరికిన మహిళా ఎంపీ.. ఎందుకో తెలుసా?

న్యూఢిల్లీ, ఆగష్టు 1: తృణమూల్ ఎంపీ కకోలి ఘోష్ దస్తీదార్ ఇవాళ లోక్‌సభలో పచ్చి వంకాయను కొరికారు. ధరల పెరుగుదల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ఆమె ఇలా చేశారు. ధరల పెరుగుదలపై చర్చకు అనుమతించినందుకు థ్యాంక్స్ చెప్పిన ఆమె.. చాలా సమయం తర్వాత ఈ అంశంపై డిబేట్ జరిగిందన్నారు. వంట గ్యాస్ ధరలు బాగా పెరిగిపోయాయని, వంటను ఎలా వండుకోవాలని, మేం పచ్చి కూరగాయలు తినాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఆమె తన చేతుల్లో ఉన్న పచ్చి వంకాయను కొరికేశారు. పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని ఎంపీ దస్తీదార్ డిమాండ్ చేశారు. గడిచిన కొన్ని నెలల్లో ఎల్పీజీ సిలిండర్ ధర నాలుగు సార్లు పెరిగిందని, రూ. 600 నుంచి రూ. 1100కు పెరిగినట్లు ఆమె చెప్పారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విశాఖలో అవగాహన ర్యాలీ

అమరావతి, ఆగష్టు 1: ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌తో విపరీతమైన ముప్పు పొంచి ఉన్నదంటూ విశాఖలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధాన్ని అమలు చేయడంతోపాటు ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలంటూ విశాఖ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం విశాఖలోని పలు మార్కెట్లలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ర్యాలీగా వెళ్లి అక్కడి విక్రేతలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ సూచించారు. అదేవిధంగా వారికి క్లాత్ బ్యాగులను అందజేసి ఇలాంటి వాటిని వాడేలా వినియోగదారులను ప్రోత్సహించాలని చెప్పారు.

ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా విశాఖ బీచ్ రోడ్డులో ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు ఫెయిర్ షేకేసింగ్ ఏర్పాటు చేశారు. జూన్ 5 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చింది. దీనికి చాలా ముందుగా క్లాత్‌లో కుట్టిన సంచుల సరఫరా చేపట్టారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు వ్యతిరేకంగా విస్తృతమైన అవగాహన ప్రచారాలను చేపడుతున్నారు. మున్ముందు ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంపై కూడా జీవీఎంసీ దృష్టి సారించింది.

ప్లాస్టిక్ సామగ్రిని దూరంగా పెట్టడంలో ప్రజల్లో పెద్ద ఎత్తున మార్పు వస్తున్నది. జీవీఎంసీ గత కొంత కాలంగా చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలతో ప్రజలు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించినట్లుగా తెలుస్తున్నది. ప్లాస్టిక్ నిషేధంపై వినియోగదారులలో మార్పు తీసుకురావడాన్ని సవాలుతా తీసుకుని అమలుచేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీషా తెలిపారు. ఆహారాల వ్యాపారం, స్నాక్ సెంటర్లు, టిఫిన్ అవుట్‌లెట్‌లు, ఇతర వాణిజ్య యూనిట్లను నిర్వహించే వారిని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# దళితబంధు బృహత్తరమైన పథకం, నియోజకవర్గానికి 1500 యూనిట్లు : మంత్రి కొప్పుల

కరీంనగర్ , ఆగష్టు 1:అన్ని రంగాలలో అణగారిపోయిన దళితుల జీవితాలలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకానికి రూపకల్పన చేశారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి బృహత్తరమైన, విప్లవాత్మకమైన పథకం ఇప్పటివరకు మన తెలంగాణలో తప్ప ఈ భూమ్మీద మరెక్కడా లేదన్నారు. ఈ పథకం అమలు విషయంలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని, ఎవరూ అయోమయానికి, గందరగోళానికి గురికావొద్దని మంత్రి స్పష్టం చేశారు.

ఈ పథకాన్ని సీఎం కేసీఆర్ యజ్ఞం మాదిరిగా దృఢ సంకల్పంతో అమలు చేస్తున్నారన్నారు మంత్రి కొప్పుల ఈశ్వర్. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 100 యూనిట్లకు సంబంధించి మొత్తం 11వేల 500పూర్తి కాగా, మిగిలిన 335యూనిట్ల గ్రౌండింగ్ నాలుగైదు రోజుల్లో పూర్తవుతుందన్నారు. నియోజకవర్గానికి 1500 యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందని, వచ్చే ఎనిమిదేళ్లలో మొత్తం 17లక్షల ఎస్సీ కుటుంబాలకు ఈ పథకం అందుతుందన్నారు. వారి జీవితాలలో వెలుగులు ప్రసరిస్తాయని మంత్రి ఈశ్వర్ పేర్కొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీ



నిర్మల్, ఆగస్టు 1: బాసర ట్రిపుల్ ఐటీ విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాలయ కల్పనకు నాణ్యమైన విద్యా బోధనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలో మంత్రిని బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీ వెంకట రమణ మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా బాసర విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలు, ప్రస్తుతం జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, క్యాంటిన్ నిర్వహణ- ఆహార నాణ్యత, బోధన, బోధనేతర అంశాలు గురించి వీసీ ..మంత్రికి వివరించారు.

సమస్యలు పునరావృతం కాకుండా ప్రణాళికల రూపకల్పన, దశల వారీగా వాటిని అమలు చేయడం, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, కమిటీల ఏర్పాటు తదితర అంశాల గురంచి చర్చించారు.

విద్యార్థుల భవిష్యత్, వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే యూనివర్సిటీని సందర్శించి, క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ ముష్రఫ్ అలీ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్ బొర్కడే, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రణాళికగా శ్రమిస్తే అద్భుతాలు సృష్టించొచ్చు: సదా భార్గవి

తిరుపతి, ఆగష్టు 1: ఇష్టమైన రంగాల్లో లక్ష్యాలు నిర్ణయించుకుని, ప్రణాళిక ప్రకారం శ్రమిస్తే విద్యార్థినులు అద్భుతాలు సృష్టించవచ్చునని టీటీడీ జేఈఓ శ్రీమతి సదా భార్గవి అన్నారు. ఒక్కొక్కరిలో ఒక్కో కళ దాగి ఉంటుందని, వాటిని వెలికి తీసి సమాజావృద్ధికి అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాల 70వ వార్షికోత్సవం సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదా భార్గవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకుపోవడంతో పాటు విద్యను ప్రోత్సహిస్తున్న ఏకైక సంస్థ టీటీడీ మాత్రమేనని సదా భార్గవి చెప్పారు. శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాల ఇటీవల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు రావడానికి కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులను ఆమె అభినందించారు. విద్యను స్వామివారు ఇస్తున్న మహా ప్రసాదంగా భావించి చక్కగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. విద్య కేవలం ఉద్యోగం కోసమే కాదని, జ్ఞానానికి ఉద్యోగానికి సంబంధం లేదని ఆమె చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళ విద్యను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. మాతృ భాషను గౌరవించుకుంటూ మనకు మనం గౌరవించుకోవాలన్నారు.

ఎస్ వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మహమ్మద్ హుసేన్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్, సమాజం అభివృద్ధి కోసం విద్యార్థినులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. అవరోధాలను కూడా అనుకూల అంశాలుగా మలుచుకుని అభివృద్ధి వైపు సాగాలన్నారు. వైదిక్ సైన్స్ లో వేల సంవత్సరాల క్రితమే నానో టెక్నాలజీ, విమానాలు, బ్రహ్మాస్త్రాల గురించి తెలిపారని, సూర్యుడి నుంచి భూమికి ఉన్న దూరం కూడా వెల్లడించారని చెప్పారు. స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకుని కష్టపడి చదివి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.

# షేర్ అలీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ , ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ఈనెల 15, 16వ తేదీలలో కరీంనగర్ శివారు తీగల వంతెన వద్దనున్న ప్రతిష్టాత్మకమైన హాజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా రహ్మతుల్లా అలైహి దర్గా ఉరుసు ఉత్సవాలను జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు ఎండి. మాజీద్ అలీ కరీంనగర్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఉరుసు ఉత్సవాల పోస్టర్ను టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు మాజీద్ అలీ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో అతి ప్రాముఖ్యత గల దర్గా షేర్ అలీ బాబా దర్గా అని, 15వ తేదీన సందల్ మహోత్సవం, ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని, 16వ తేదీన ఉరుసు ఉత్సవం (జాతర) నిర్వహిస్తామని, ఈ ఉత్సవాలకు మానకొండూర్, నుస్తులాపూర్,, ఎల్ఎండి కాలనీ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని ఆయన పేర్కొన్నారు. ఉరుసు ఉత్సవాలకు హాజరయ్యే వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ సోఫీ మాషయక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సులేమాన్, మైనారిటీ నాయకులు అయూబ్, ఖదీర్, షకీల్, ఆర్ఫాన్, ఆఫ్జల్, టీ ఆర్ ఏస్ నాయకులు శాతరాజు యాదగిరి, కాసం బ్రహ్మారెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జిల్లా యాదవ యూత్ సంఘం నూతన కార్యవర్గం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ యూత్ నూతన కార్యవర్గం ని సోమవారం సిరిసిల్ల పట్టణంలో పద్మనాయక కల్యాణ మండపంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా యూత్ అధ్యక్షుని గా కాశావేణి మహేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి గా మందాటి తిరుపతి ,గౌరవ అధ్యక్షులు మోతె మహేష్, ఉపాధ్యక్షులు గా శీలం విజయ్ యాదవ్, కోమ్మనబోయిన సంతోష్, కోశాధికారిగా గంగుల ప్రశాంత్,సహాయకార్యదర్శిగా బొజ్జ తిరుపతి, ప్రచార కార్యదర్శిగా వట్టెల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .నూతనంగా ఎన్నికైన యూత్ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యాదవ్ యూత్ కులబాంధవుల కు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# బిపిపి యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రతినిధులతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

హైదరాబాద్, ఆగష్టు 1: యూకేకు చెందిన ప్రముఖ బిపిపి యూనివర్సిటీ, మరియు సన్వారియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ సోమజిగూడా పార్క్ హోటల్లో బిపిపి యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రతినిధులతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి వివిధ స్టేక్‌హోల్డర్స్ హాజరయ్యారు మరియు వారు బిపిపి విశ్వవిద్యాలయ ఉన్నత స్థాయి ప్రతినిధులతో సంభాషించారు.

ఈ కార్యక్రమంలో బిపిపి యూనివర్సిటీ ఉన్నతస్థాయి ప్రతినిధులు మాట్లాడుతూ బిపిపి యూనివర్శిటీ భారత్ దేశంలో మంచి పేరు పొందిన ఏకైక విదేశీ యూనివర్శిటీ అని అన్నారు. భారత దేశం నుండి ఉన్నత చదువుకై యునైటెడ్ కింగ్డంకు (యూ.కే) వస్తున్న స్టూడెంట్స్ కు మంచి భవిష్యత్తు అందించడానికి బిపిపి యూనివర్శిటీ తోడు ఎంతో అవసరమని అన్నారు.

గతం నుండి పోల్చుకుంటే ప్రస్తుత స్టూడెంట్స్ రిక్రూట్‌మెంట్లో బిపిపి యూనివర్సిటీ నంబర్ వన్ స్థానంలోలో ఉంది అని తెలిపారు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్ళిన విద్యార్థులు 100% బిపిపి యూనివర్సిటీ పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నారు అని యునివర్సిటి ప్రతినిధులు తెలిపారు. మరియు వాళ్లకు ప్లేస్‌మెంట్ లో కూడా బిపిపి యూనివర్సిటీ సపోర్ట్ ఉంటాయి అని తెలిపారు.

# పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 5న, బ్రహ్మర్షి పితామహ పత్రీజీ అమృతోత్సవం

హైదరాబాద్, ఆగష్టు 1: ప్రముఖ ఆధ్యామికవేత్త, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జూలై నెల 24వ తేదిన తన భౌతిక దేహాన్ని విడిచివేసిన నేపథ్యంలో ఆగస్ట్ 5వ తేదిన హైదరాబాద్ శ్రీశైలం రహదారిలో ఉన్న కడ్తాల్ వద్దగల కైలాసపురి క్షేత్రంలో పత్రీజీ అమృతోత్సవం నిర్వహించనున్నట్లు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి మూవ్‌మెంట్ సభ్యులు తెలియచేసారు.

ఈ సందర్భంగా పత్రీజీ చిన్న కూతురు పరిమళ పత్రీ మట్లాడుతూ, ఆగస్ట్ అయిదవ తేదిన జరగబోయే అమృతోత్సవం కార్యక్రమానికి మంత్రులు, ఎమేల్యేలు, ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మిక వెత్తలతో పాటు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల నుండి దాదాపు 20వేల మందికి పైగా హాజరౌతారని భావిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 5 నుండి రాత్రి 9వరకు సాంస్కృత కార్యక్రమాలు, గురువుల ప్రసంగాలు, పత్రీజీ పై డాక్యుమెంటరీ లాంటి వివిధ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. అదేవిధంగా కైలాసపురి కి పత్రీజీ శక్తిపీఠంగా నామకరణం చేయనున్నట్లు తెలిపారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ స్ఫూర్తితో ధ్యాన జగత్తును విశ్వవ్యాప్తం చేయటమే తమ లక్ష్యమని పరిమళ పత్రీ తెలిపారు.

# పెద్దలు చూపిన మార్గంలో సమాజం కోసం పనిచేయడమే అసలైన వారసత్వం: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగష్టు 1: మన పెద్దలు సంపాదించిన ఆస్తిని పంచుకోవడమొక్కటే వారసత్వం కాదని, వారు చూపిన ఆదర్శాలను పాటిస్తూ సమాజసేవను ముందుకు తీసుకెళ్లడమే అసలైన వారసత్వమని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. సమాజం కోసం పనిచేయడం చాలా ఆనందాన్నిస్తుందని.. దీని ద్వారా కలిగే తృప్తి మరెక్కడా దొరకదని ఆయన అన్నారు.

సోమవారం ఢిల్లీలో రాష్ట్రీయ సేవా సంస్థ (రాస్) కార్యాలయాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజసేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన ఎవరైనా సరే సమాజం కోసం తమ సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించాలని, మరీ ముఖ్యంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు దీన్నో బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు.

గ్రామీణాభివృద్ధితో పాటు పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం అందించడం, మహిళాసాధికారత, స్త్రీ–శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న సాంకేతిక అంతరాన్ని తగ్గించేదిశగా ప్రభుత్వాలు చేస్తున్న కృషికి స్వచ్ఛంద సంస్థలు తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ విషయంలో రాస్ సంస్థ చేసిన కృషిని ఉపరాష్ట్రపతి అభినందించారు. శ్రీ పి.రాజగోపాల్ నాయుడు నేతృత్వంలో ప్రారంభమైన రాస్ సంస్థ దిన దిన ప్రవర్థమానమై.. తదనంతరం డాక్టర్ గుత్తా మునిరత్నం నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు.

సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల్లో ప్రత్యేకించి మహిళలు, వ్యవసాయ సంఘాల్ని భాగస్వాముల్ని చేస్తూ, సామరస్యాన్ని, జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు రాస్ చేసిన కృషి ఉన్నతమైనదని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజాన్నే తమ కుటుంబంగా భావించి, సమాజసేవలోనే పరిపూర్ణ ఆనందాన్ని పొందే శ్రీ మునిరత్నం నాయుడు గారు తనకెంతో ఆత్మీయులన్నారు. తననెప్పుడు కలిసినా ఆయన మాట్లాడే వంద మాటల్లో 99 మాటలు రాస్ సంస్థ గురించి, సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న వారి జీవితాల గురించే ఉండేవని ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు.

శ్రీ మునిరత్నం నాయుడు సేవా దృక్పథాన్ని గౌరవిస్తూ, తన తనయుడు హర్ష ఏర్పాటు చేసిన 'ముప్పవరపు ఫౌండేషన్' సామాజిక సేవా విభాగ అవార్డును 2020 జనవరిలో శ్రీ మునిరత్నం నాయుడు గారికి అందించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. శ్రీ మునిరత్నం నాయుడు గారి చిత్తశుద్ధి, దేశభక్తి, నిరాడంబరత, నిస్వార్థ చింతన ఈతరం యువతకు ఆదర్శనీయమైనవని, గాంధీజీ కలలుగన్న నవభారత నిర్మాణానికి మార్గం చూపించేవని ఆయన పేర్కొన్నారు.

సేవలో లభించే సంతృప్తి మహోన్నతమైనదని, ఈ సంతృప్తే స్వర్ణభారత్ ట్రస్ట్ స్థాపనకు నాంది పలికింది. తన కుమార్తె శ్రీమతి దీపా వెంకట్ సారధ్యంలో గ్రామీణ భారతం, మహిళలు, యువత సాధికారతే ధ్యేయంగా స్వర్ణభారత్ ట్రస్ట్ ముందుకు సాగుతోందని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఇదే స్ఫూర్తితో తన కుమారుడైన శ్రీ హర్షవర్ధన్ సైతం 'ముప్పవరపు ఫౌండేషన్' ద్వారా స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలకు సహకారం అందిస్తున్నారన్నారు. తన మనుమడు, మనుమరాళ్లు సైతం అదే బాటలో పయనించడం తన సంతోషాన్ని రెట్టింపు చేసిందన్నారు.

శ్రీ మునిరత్నం నాయుడు గారు పరమపదించిన తర్వాత వారి సేవామార్గాన్ని వారి అల్లుడైన శ్రీ ఎస్. వెంకటరత్నం కొనసాగిస్తుండటం అభినందనీయమని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 4 దశాబ్దాల పాటు తమ సేవలు అందించిన రాస్ సంస్థ ఇప్పుడు దేశ రాజధానికి సైతం కార్యకలాపాలు విస్తరించడం ఆనందదాయకమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఢిల్లీలో రాస్ సంస్థ ఏర్పాటు కోసం శ్రీ మునిరత్నం నాయుడు గారు ఎంతో తపించారని, వారి కల నేటికి సాకారం అయ్యిందన్నారు. అయితే ఇంతటి ప్రత్యేకమైన రోజు వారు మన మధ్యలేకపోవడం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో రాస్ అందించిన సేవల గురించి తెలిసి ఎంతో సంతోషించానన్న ఉపరాష్ట్రపతి, స్వచ్ఛంద సేవా సంస్థలు ఇలాంటి స్ఫూర్తినే అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు. చేయాలనే మనసుంటే సేవకు హద్దులు, అడ్డు గోడలు ఉండవని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా, సేవా కార్యక్రమాల విస్తృతి పెరగాలే తప్ప తగ్గకూడదన్నది తన అభిలాషని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాస్ ఉపాధ్యక్షులు శ్రీ చిరంజీవి, ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటరత్నం సహా రాస్ నిర్వహణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షనల్ వర్టికల్స్ విధానంలో కేసుల దర్యాప్తులో మెరుగైన ఫలితాలు : అడిషనల్ డీసీపీ శబరిష్



ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): పోలీసు సిబ్బంది వృత్తి పరమైన పని సామర్థ్యాన్ని పెంపొందించేందుకై అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంలో కేసుల దర్యాప్తులో మెరుగైన ఫలితాలు రావడంతో పాటు నేరస్తులకు సకాలంలో శిక్షపడుతున్నాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ శబరిష్ అన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ అమలులో తీసుకోవలసిన చర్యలుపై సంబంధిత వర్టికల్స్ ఇంచార్జులతో పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తరగతులకు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొని మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ల వారీగా పోలీసుల పనితీరుని తెలిపే సత్వర స్పందన, నేరాల నిరోధం, నేర పరిశోధన చేధింపు, త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తిచేసి సకాలంలో కోర్టుకు సమర్పించడం, సమన్ల జారీ, వారెంట్లను అమలు చేయడం, కోర్టులలో పకడ్బందీగా సాక్ష్యాల నమోదు చేసి, నేరస్తులకు శిక్షపడేలా పనిచేయడం.. తదితర అంశాల వారీగా ఫంక్షనల్ వర్టికల్స్ అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలోని అత్యంత మారుమూల పోలీస్ స్టేషన్లలోని కానిస్టేబుల్ స్థాయి అధికారుల పనితీరు కూడా వీటిద్వారా మదింపు చేసి, ఉత్తమ సేవలందించే పోలీస్ అధికారులను ప్రత్యేకంగా గుర్తించి, రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందచేస్తున్నామని తెలిపారు.

ఈ విధానం ద్వారా పోలీసుల పని సామర్థ్యం పెరగడమే కాకుండా.. పౌరులకు మెరుగైన పోలీసింగ్ అందించేందుకు దోహదపడుతుందని అన్నారు.

కార్యక్రమంలో ఏసీపీలు రామోజీ రమేష్, భస్వారెడ్డి, వెంకటస్వామి, వర్టికల్ ఇంచార్జ్ ఏసీపీ బాబురావు, సిఐలు చిట్టిబాబు, శ్రీధర్, సర్వయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, మురళీ, సతీష్, సాంబరాజు, సురేష్, ఐటి కోర్ టీమ్ ఇంచార్జ్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందించడమే కేసీఆర్ లక్ష్యం

## – ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మం, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి



కేసీఆర్ వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సోమవారం సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న డయాలసిస్ మిషన్లకు అదనంగా 5 డయాలసిస్ మిషన్లు మంజూరైన కారణంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వైద్యరంగంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని సందర్భంగా సండ్ర వెల్లడి చేశారు. ప్రతి పల్లెకు వైద్యం అందాలనే లక్ష్యంతో పల్లె దవాఖానాలు పట్టణాల్లో పట్టణ దవాఖానాలు ఏర్పాటు చేస్తూ ఇంటింటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిచడం అనే లక్ష్యంతో కేసీఆర్ ప్రతి జిల్లా కేంద్రంలో ఓ మెడికల్ కళాశాలను మంజూరు చేశారని చెప్పారు. ఒకప్పుడు డయాలసిస్ చేసుకోవాలంటే సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి వచ్చేదని నేడు ప్రజలకు అందుబాటులో డయాలసిస్ కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిగా ఏర్పాటు చేసిందని తెలిపారు. 2018 వ సంవత్సరంలో సత్తుపల్లి వైదబిధాలు పరిషత్ ఆసుపత్రిలో ఐదు డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేయటం ద్వారా ఇప్పటివరకు సుమారు 22,000 మందికి డయాలసిస్ నిర్వహించారని తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త భవనం నిర్మాణానికి ముఖ్యమంత్రికి విజ్ఞాపన చేసిన వెంటనే 44 కోట్ల రూపాయల వ్యయంతో నూతన ఆసుపత్రి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని ఇందుకు సత్తుపల్లి ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటారని చెప్పారు. ఆసుపత్రి భవనం శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర వైద్య విధాన శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును డయాలసిస్ మిషన్లు అదనంగా కావాలని కోరిన వెంటనే మంజూరు ఇవ్వటం నేడు మంజూరుకు సంబంధించిన అనుమతి పత్రాలను పంపించటం అభినందనీయమని చెప్పారు. సత్తుపల్లి ప్రాంతం వైద్య రంగానికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంజూరు అనుమతి ఇచ్చిన వైద్య శాఖ మంత్రి కి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు ప్రతిరోజు ఐదు డయాలసిస్ మిషన్ల ద్వారా 25 మందికి డయాలసిస్ నిర్వహిస్తుండగా అదనంగా 5 మిషన్లు డయాలసిస్ రావడం ద్వారా 50 మందికి డయాలసిస్ నిర్వహించే అవకాశం దక్కిందని చెప్పారు.

కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మన్ కూసంపుడి మహేష్, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, కొత్తూరు ప్రభాకర్ రావు, గాదే సత్యనారాయణ, కౌన్సిలర్లు అనిల్, రాఘవేంద్ర, తడికమళ్ళ ప్రకాష్, మధు, గఫర్, తదితరులు ఉన్నారు.

# గజ్వేల్‌లో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, ఆగష్టు 1: మొదటి గంట తల్లి పాలు బిడ్డకు పట్టిస్తే అది మొదటి టీకాతో సమానం అవుతుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవానికి గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియం వేదికైంది.

పట్టణంలోని తల్లిపాల సొసైటీ, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మేధా, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, భవాని పాలి క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంత్రి హరీశ్ రావు, డాక్టర్ వాసవచారి సమక్షంలో 500 మంది తల్లులతో పాటు ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి 'బుక్ ఆఫ్ ఇండియా'లో రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి ఇద్దరికి ఉపయోగం ఉంటుందన్నారు. రోగనిరోధక శక్తి పెంచి బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతుందని పేర్కొన్నారు.

డబ్బా పాలు వద్దు.. తల్లి పాలు ముద్దు మన నినాదం కావాలని ఆయన సూచించారు. ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్ వాడీలది కీలక పాత్ర అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తాయి.సమాజంలో..తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. 'హబివజూ జజూ ఈనీతీ :తీవజీబబిటవవటతినిఙ: ఇటబీఇ-జీబివ జీనిట ాబీజూజూనీతీబి' అనే నినాదంతో ఈ వారం పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

తల్లులు పాలు పట్టలేని నవజాత శిశువులకు, తల్లులు మరణించిన శిశువులకు, అనారోగ్యంతో ఉన్న లేదా తగినంత పాలు అందని శిశువులకు.. లేదా తల్లి పాలను తీసుకోలేని శిశువులకు పాలు అందించాలని మదర్




మిల్క్ బ్యాంకులను.. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రారంభించాం.

హైదరాబాద్ నీలోఫర్ పిల్లల దవాఖానలో మొట్ట మొదటగా ఏర్పాటు చేశాం. ఇది విజయవంతం కావడంతో వరంగల్, ఖమ్మంలోనూ మదర్ మిల్క్ బ్యాంక్ అందుబాటులోకి తెచ్చామని మంత్రి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.

# వేములవాడ లో ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ప్రపంచఆటోడ్రైవర్లదినోత్సవాన్నిపురస్కరించుకుని వేములవాడ ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తిప్పాపూర్ బస్టాండ్ వద్ద ఆటో యూనియన్కార్యాలయం ముందు ఘనంగానిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ భీమ్ రెడ్డి కేక్ కట్ చేసి ఆటో కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు . జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజ్మత్ అలీ ,ఆటో యూనియన్ నాయకులు సాబీర్, యూసుఫ్, అంజద్ పాషా, దేవయ్య , నర్సయ్య వివిధ రూట్ల బాధ్యులు , ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# సంజయ్ రౌత్ కుటుంబాన్ని కలిసిన ఉద్ధవ్ ఠాక్రే

ముంబై , ఆగష్టు 1: శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కుటుంబాన్ని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన తల్లితో పాటు భార్య, కుమార్తెను కలిసి ఓదార్చారు. పత్రాచాల్ భూ కుంభకోణంలో సంజయ్ రౌత్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరు గంటలకుపైగా విచారించిన అనంతరం ఆదివారం అర్ధరాత్రి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, తాను నిర్దోషినని, తనను కేసులో ఇరికిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. ఈడీ అధికారులు సంజయ్ రౌత్‌ను పీఎంఎల్ఏ కోర్టులో హాజరుపరిచి, ఆ తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం జేజే ఆసుపత్రికి తరలించారు.

రౌత్ అరెస్టుపై మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే స్పందించారు. ద్రోహాన్ని మహారాష్ట్ర ఎన్నటికీ సహించదని, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం పతనం తప్పదని అన్నారు. కొంకణ్ ప్రాంతంలో తన పర్యటన సందర్భంగా శివసేన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ షిండే ప్రభుత్వం దృష్టి 'చెత్త రాజకీయాల'పైనే ఉందని, ప్రజా సంక్షేమంపై కాదని విమర్శించారు. ఈ మొత్తం రాజకీయ నాటకం ఒకటిన్నర నెలలని, మహారాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైనా పడిపోవడం ఖాయమన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా ఈరోజు శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాజన్న ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, ఖమ్మం గణేష్, తదితరులు ఉన్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకుని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 1: (నేటినిజం ప్రతినిధి): ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి మున్సిపల్ చైర్పర్సన్ కమర్షియల్ రామతీర్థ పు మాధవి పూల మొక్క అందించి స్వాగతం పలికిన నారు అనంతరం ఎమ్మెల్సీ అనంతరం ఎమ్మెల్సీ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు తో పాటు ముందుగా కోడె మొక్కులు చెల్లింపు చేసుకున్నారు.అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్తి ఆశీర్వాదం చేసినారు . ఆలయ ఏఇ ఓ శ్రీనివాస్ ,పర్యవేక్షకులు నాగుల మహేష్ స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు .ఆయన వెంట కౌన్సిలర్ జొగం శంకర్, కో ఆప్షన్ మెంబర్ లు కట్కూరి శ్రీనివాస్ , షేక్ సర్వర్ బాబూన్,టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు , టీఆర్ఎస్ నాయకులు రాపెల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.